1st Year Happy Work Anniversary.

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health — Best for Readers — THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 184 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 29 మే 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 184 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 29 May 2025 PAGES : 8 PRICE : 3/-


# తెలుగుజాతి గుండెల్లో పెట్టుకున్న ఏకైక నాయకుడు ఎన్టీఆర్





- రెండు రంగాల్లో రారాజుగా రాణించడం ఎన్టీఆర్‌కు మాత్రమే సాధ్యమైన ఘనత
- సమాజంలో అన్ని వర్గాలు కీర్తించే నాయకుడు ఎన్టీఆర్
- రెండో రోజు మహానాడు వేదిక పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు



(షణ్ముఖ వెలుగు బ్యూరో, అమరావతి, మే 28)

తెలుగుజాతి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే వ్యక్తి ఎన్టీఆర్ అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. బుధవారం ఎన్టీఆర్ జయంతి సందర్భంగా మహానాడు వేదిక పైనుంచి నివాళులు అర్పించారు.

ఒకే వ్యక్తి రెండు రంగాల్లో రారాజుగా రాణించడం కేవలం ఎన్టీఆర్ కు మాత్రమే సాధ్యమైన ఘనత అని చెప్పారు. సాధారణ రైతు బిడ్డగా పుట్టిన ఎన్టీఆర్ నటుడిగా, రాజకీయ నాయకుడిగా రాణించారని గుర్తు చేశారు. పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్ఠించిన నాయకుడు ప్రపంచంలో ఎన్టీఆర్ మాత్రమేనని చంద్రబాబు చెప్పారు.

**పదవికి కొత్త భాష్యం..**

అధికారం అంటే బాధ్యత అని, పదవి అంటే సేవ చేసే అవకాశమని, పాలకులు అంటే సేవకులని చెప్పి దేశ రాజకీయాల అర్థాలే మార్చిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. సాధారణ ప్రభుత్వ ఉద్యోగి స్థాయి నుంచి తెలుగు సినీరంగంలో ఎవరెస్టుగా ఎదగడం, ప్రజల కోసం పార్టీ పెట్టి ముఖ్యమంత్రి కావడం అనితర సాధ్యమని, మన కళ్లముందు కనిపించిన యుగపురుషుడు ఎన్టీఆర్ అని చెప్పారు. ఎన్టీఆర్ జీవితమేమీ పూలపాన్పు కాదని, నిరంతరం పోరాటాలతోనే ఆయన ఎదిగారని చెప్పుకొచ్చారు. స్వీయక్రమశిక్షణ, నీతి నిజాయితీ, పట్టుదల ఆయన ఆయుధాలని చంద్రబాబు తెలిపారు.

**పసుపు జెండా శాశ్వతం..**

43 ఏళ్ల క్రితం ఎన్టీఆర్ రూపొందించిన పసుపు జెండా దేశ రాజకీయాల్లో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిందని చంద్రబాబు చెప్పారు. ఈ జెండా శాశ్వతంగా ఉంటుందని, తెలుగుజాతి ఉన్నంత వరకు ఎన్టీఆర్ గుర్తుంటారని అన్నారు. సినీ రంగంలో 33 ఏళ్లు, రాజకీయ రంగంలో 13 ఏళ్ల పాటు ఎన్టీఆర్ అద్వితీయ చరిత్ర సృష్టించారని తెలిపారు. ఎన్టీఆర్ విగ్రహం చూస్తూ ఏ సంకల్పం చేసినా దానిని సాధించే శక్తి, సామర్థ్యం మీకు వస్తుందని చంద్రబాబు వివరించారు.

**ఆయన ప్రసంగమే ఓ గర్జన..**

చైతన్యరథంపై రాష్ట్రంలో తిరుగుతూ ఎన్టీఆర్ గర్జించారని చెప్పారు. ఎన్టీఆర్ ప్రసంగిస్తుంటే గర్జించినట్లే ఉండేదని గుర్తు చేసుకున్నారు. ప్రపంచంలో మరెవ్వరికీ సాధ్యం కాని ఘనతలు ఎన్నో ఆయన అలవోకగా సాధించారని చంద్రబాబు కొనియాడారు. ఎన్టీఆర్ అంటే పేదలకు భరోసా అని, యువతకు భవిష్యత్తు అని, కార్మిక లోకానికి అండ అని చెప్పారు. సమాజంలో అన్ని వర్గాలు కీర్తించే ఏకైక నాయకుడు ఎన్టీఆర్ అని చంద్రబాబు పేర్కొన్నారు.

**సుపరిపాలనకు ఆద్యులు ఎన్టీఆర్..**

సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన తో పాలనలో కొత్త ఒరవడికి ఎన్టీఆర్ ఆద్యులుగా నిలిచారని చంద్రబాబు చెప్పారు. పేద వాడికి పట్టెడన్నం పెట్టాలని రెండు రూపాయలకు కిలో బియ్యం తెచ్చారని, అందరికీ పక్కా ఇళ్లు, బడుగులకు జనతా వస్త్రాలు అందించారని గుర్తు చేశారు. వృద్ధాప్య పెన్షన్లు, రూ.50కే హార్స్ పవర్ విద్యుత్, గురు కుల పాఠశాలల ఏర్పాటు, పిల్లలకు మధ్యాహ్న భోజన పథకం, మహిళలకు ఆస్తి హక్కు, సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణం, ఉద్యోగాల కల్పన, పరిశ్రమల ఏర్పాటు, రోడ్ల నిర్మాణం... ఇలా సంక్షేమాన్ని- అభివృద్ధిని సమతుల్యం చేశారని చంద్రబాబు పేర్కొన్నారు. పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేసి, సింగిల్ విండో విధానానికి రూపకల్పన చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. స్థానిక సంస్థల్లో బీసీలకు, మహిళలకు రిజర్వేషన్లు ప్రవేశపెట్టింది ఎన్టీఆరేనని గుర్తుచేశారు. -మిగతా 2లో

## 'హరిహర వీరమల్లు'కైనా ఇదే విధానం

**టికెట్ ధర పెంపునకు చలనచిత్ర వాణిజ్య మండలి ద్వారానే అర్జీలు**

**సినిమా హాళ్ల బంద్ ప్రకటన వెనుక కారణాలు తేల్చాలి**

**సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి దుర్గేష్‌తో భేటీలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచనలు**



(షణ్ముఖ వెలుగు, అమరావతి, మే 28)

'రాష్ట్రంలో సినిమా హాళ్ల నిర్వహణను పకడ్బందీగా చేపట్టాలి. ప్రేక్షకులకు మెరుగైన సేవలందించాలి. ఆ దిశగా అన్ని ప్రభుత్వ శాఖలూ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలి. కొత్త చిత్రాల విడుదల సందర్భంలో టికెట్ ధరల పెంపు నిమిత్తం నిర్మాతలు, వారి సంబంధీకులు వ్యక్తిగత హోదాలో కాకుండా తెలుగు చలనచిత్ర వాణిజ్య మండలి ద్వారానే ప్రభుత్వాన్ని సంప్రదించే విధానం అమలు చేయాలి. త్వరలో విడుదలయ్యే హరిహర వీరమల్లు సినిమాకు సైతం టికెట్ ధరల పెంపు కోసం నిర్మాత వ్యక్తిగతంగా కాకుండా చలనచిత్ర వాణిజ్య మండలి ద్వారా ప్రభుత్వానికి అర్జీ ఇవ్వాల్సిందే. ఇందులో తన, మన భేదాలొద్దు' అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. సినిమా హాళ్ల బంద్ ప్రకటనలు, ఈ క్రమంలో తమ శాఖ ద్వారా చేపట్టిన చర్యలు, తాజా పరిణామాలను సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు మంగళవారం వివరించారు.

పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. టికెట్ ధరల పెంపు, సినిమా హాళ్ల నిర్వహణతో పాటు ఏ విషయంలోనైనా ప్రభుత్వ శాఖలు తమ విధులను, పర్యవేక్షణను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. టికెట్ ధర కన్నా సినిమా హాల్లో పాప్‌కార్న్ లాంటి తినుబండారాలు, శీతల పానీయాలు, చివరకు మంచినీళ్ల సీసాల ధరలు సైతం భారీగా ఉండటంపై ఈ సందర్భంగా చర్చించారు. వాటి అసలు ధర ఎంత? ఎంతకు విక్రయిస్తున్నారు? నాణ్యతా ప్రమాణాలేమిటనే అంశాలను సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి, ధరల నియంత్రణ చేపట్టాలని పవన్ ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా మల్టీప్లెక్స్‌లు, సింగిల్ స్క్రీన్లలో ఆహార పదార్థాలు, శీతల పానీయాల వ్యాపారంలోనూ గుత్తాధిపత్యం సాగుతోందని ప్రభుత్వం దృష్టికి వచ్చినందున, ఈ అంశంపైనా విచారణ చేపట్టాలని మంత్రి దుర్గేష్‌కు సూచించారు. ప్రేక్షకులు కుటుంబసమేతంగా సినిమా హాలుకు రావాలంటే తినుబండారాలు, పానీయాల ధరలు చూసి వెనుకంజ వేసే పరిస్థితి రాకూడదన్నారు. ధరలు తగ్గితే ప్రేక్షకుల సంఖ్యతోపాటు ప్రభుత్వానికి ఆదాయం కూడా పెరుగుతుందన్నారు. దీనిపై పన్నుల శాఖతో పరిశీలన చేయించాలని పవన్ కల్యాణ్ సూచించారు.

**సినిమా హాళ్ల బంద్ నేపథ్యంపై..** సినిమా హాళ్ల బంద్ ప్రకటనల నేపథ్యం, నలుగురు వ్యక్తులంటూ ప్రచారం, తమకు సంబంధం లేదని ఇద్దరు నిర్మాతలు ప్రకటించడం, తూర్పుగోదావరి జిల్లాలోనే తొలుత బంద్ ప్రకటన వెలువడటం తదితర అంశాలు చర్చకు వచ్చాయి. సినిమా హాళ్ల బంద్ ప్రకటన వెనుక -మిగతా 2లో

## ఉగ్రవాదమే పాకిస్థాన్ యుద్ధనీతి

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 28)

పాకిస్థాన్ ఆచరిస్తున్న ఉగ్రవాదం పరోక్ష పోరు కాదని.. ఉద్దేశపూర్వక యుద్ధ వ్యూహమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఆ వ్యూహాన్ని తిప్పికొట్టడానికి భారత్ గట్టిగా బదులిస్తుందని స్పష్టం చేశారు. ఉగ్రవాదానికి మద్దతు కొనసాగించడం ద్వారా పొరుగుదేశం యుద్ధంలో కొనసాగుతోందన్నారు.

"వసుధైక కుటుంబం అన్న భావన మన సంస్కారం..మన పొరుగువారి సంతోషాన్నీ మనం కోరుకుంటాం. మన బలాన్ని సవాలు చేస్తే..మనదేశం వీరుల గడ్డ అని కూడా చూపిస్తాం" అని మోదీ



తెలిపారు. గుజరాత్ పర్యటనలో భాగంగా ఆ రాష్ట్ర ప్రభుత్వం గాంధీనగర్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మోదీ పాల్గొని ప్రసంగించారు.

**'ఉగ్రవాదుల శవపేటికలపై పాక్ జాతీయ జెండాలు'**

ఆపరేషన్ సిందూర్‌లో హతమైన ముష్కరుల అంత్యక్రియలను పాక్ ప్రభుత్వం అధికార లాంఛనాలతో నిర్వహించిందని మోదీ దుయ్యబట్టారు. ఉగ్రవాదుల శవపేటికలపై పాక్ జాతీయజెండా కప్పటంతోపాటు సైన్యం సెల్యూట్ చేసినట్లు తెలిపారు. అందువల్ల పాక్ భూభాగం నుంచి జరుగుతున్న ఉగ్రవాదుల దాడులు పక్కా పథకం ప్రకారం వ్యూహాత్మకంగా చేస్తున్న యుద్ధమని ప్రధాని మోదీ ఆరోపించారు.

**'ముజాహిద్దీన్‌లను అప్పుడే హతమార్చి ఉంటే..'**

"ఉగ్రవాదాన్ని ఇప్పటివరకు పరోక్షయుద్ధం అనేవారం. ఈ నెల 6 తర్వాత నాటి దృశ్యాలు చూసిన తర్వాత ఇది పరోక్షయుద్ధం కాదని అర్థమైంది. అందుకు కారణం ఉంది. -మిగతా 2లో

## మహానాడును లోకేష్ మలుపు తిప్పాడు

**లోకేశ్ ప్రతిపాదించిన ఆరు శాసనాలు గొప్పగా ఉన్నాయి**

**ఈ శాసనాలు సరికొత్త చరిత్రకు నాంది అన్న టీడీపీ అధినేత**

**కోవర్టుల పట్ల పార్టీ నేతలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక**

**ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు**

(షణ్ముఖ వెలుగు బ్యూరో, అమరావతి, మే 28)

పేదరికం లేని సమాజం కోసం కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రజలు, పార్టీ భవిష్యత్తు కోసం నారా లోకేశ్ ప్రతిపాదించిన ఆరు శాసనాలు గొప్పగా ఉన్నాయని ప్రశంసించారు. మహానాడును లోకేశ్ ఒక మలుపు తిప్పారని




## మరో సారి టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబునాయుడు

**మహానాడులో ఏకగ్రీవంగా ఎన్నిక**

**ఇప్పటికే 30 ఏళ్లుగా అదే పదవిలో చంద్రబాబు**

**మరో రెండేళ్ల పాటు ఆయనే అధ్యక్షుడు**



(షణ్ముఖ వెలుగు బ్యూరో, అమరావతి, మే 28)

తెలుగుదేశం పార్టీ (టీడీపీ) జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కడపలో జరుగుతున్న టీడీపీ మహానాడు రెండో రోజు సమావేశాల్లో ఆయనను పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పార్టీ అధ్యక్ష పదవికి చంద్రబాబు ఒక్కరే నామినేషన్ వేశారు. దీంతో ఆయనను జాతీయ అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు పార్టీ నాయకత్వం ప్రకటించింది. ఆయన ఈ పదవిలో రెండేళ్ల పాటు కొనసాగుతారు. కాగా, చంద్రబాబు 1995లో తొలిసారి టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుంచి గడిచిన మూడు దశాబ్దాలుగా ఆ పదవిలో కొనసాగుతున్నారు. 2014 రాష్ట్ర విభజన వరకు పార్టీ అధ్యక్షునిగా ఉన్న ఆయన.. ఆ తర్వాత జాతీయ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. చంద్రబాబుకు పార్టీపై ఉన్న పట్టుదల, ప్రజల సమస్యలపై ఆయన చేస్తున్న కృషి, నాయకత్వ నైపుణ్యం ఇలా పలు అంశాలు ఆయనను మరోసారి అగ్రస్థానానికి చేర్చాయి. ఈ ఎన్నిక ద్వారా ఆయన నాయకత్వానికి పార్టీలో మద్దతు మరోసారి స్పష్టమైంది.

# తెలుగుజాతి గుండెల్లో పెట్టుకున్న ఏకైక నాయకుడు ఎన్టీఆర్

**రాజకీయాల్లోకి రాకముందు కూడా..**

ఎన్టీఆర్ నిరంతరం ప్రజల కోసమే ఆలోచించేవారని, రాజకీయాల్లోకి రాకముందు కూడా ప్రజల కష్టాల్లో ఉన్నప్పుడు నేనున్నానంటూ ముందుకొచ్చి సాయం చేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని చంద్రబాబు తెలిపారు. 1952 సంవత్సరంలో రాయలసీమలో కరువు వచ్చినప్పుడు,1962లో భారత్ చైనా మధ్య యుద్ధం జరిగినప్పుడు ఎన్టీఆర్ జోలె పట్టి విరాళాలు సేకరించారని చెప్పారు. 1965లో భారత్ పాకిస్థాన్‌ల మధ్య యుద్ధం జరిగినప్పుడు, 1972లో రాష్ట్రంలో కరువు వచ్చినప్పుడు, 1977లో దివిసీమ ఉప్పెన సంభవించినప్పుడు... వేల మంది మృత్యువాత పడి, లక్షలాది మంది నిరాశ్రయులైతే ఎన్టీఆర్ స్వయంగా దివిసీమ వెళ్లి సేవా కార్యక్రమాలు చేపట్టారు.

**ఎన్టీఆర్ స్ఫూర్తితో పనిచేద్దాం...స్వర్ణాంధ్ర సాధిద్దాం..**

ఈ నాలుగు దశబ్దాల్లో ఎన్నో మైలురాళ్లు దాటొచ్చామని చంద్రబాబు తెలిపారు. ఎన్నో విజయాలు, మరెన్నో అనుభవాలు మూటగట్టుకున్నామని చెప్పారు. ఎన్టీఆర్ ఆశయాలు, సిద్ధాంతాలు ముందుకు తీసుకువెళ్తున్నామని, ఆయన స్ఫూర్తితోనే సంక్షేమానికి, సంస్కరణలకు, అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని చెప్పారు. 2024లో ప్రజలు ఇచ్చిన తీర్పుతో విధ్వంసమైన రాష్ట్రాన్ని గాడిన పెట్టామని చంద్రబాబు పేర్కొన్నారు. పేదరికం లేని సమాజం కోసం ఎన్టీఆర్ తపించారని, ఆయన ఆశయ సాధన కోసం పీ4 విధానాన్ని తీసుకువచ్చామన్నారు. దీని ద్వారా జీరో పావర్టీ లక్ష్యాన్ని సాధిస్తామని తెలిపారు. ఆర్థిక అసమానతలు తగ్గించి జీవన ప్రమాణాలు పెంచుతామని వివరించారు. పార్టీ సిద్ధాంతాల్లో నూతనత్వాన్ని తెచ్చేందుకు తీసుకొచ్చిన 6 సూత్రాలు గేమ్ చేంజర్ అవుతాయని అన్నారు. ఎన్టీఆర్ ఆశీస్సులతో 2047 నాటికి తెలుగుజాతి ప్రపంచంలోనే నెంబర్ వన్ అవుతుందని చంద్రబాబు పేర్కొన్నారు.

# 'హరిహర వీరమల్లు'కైనా ఇదే విధానం

జనసేన నాయకుడు ఉన్నారని ఒక నిర్మాత ప్రకటించిన విషయాన్ని వారు చర్చించారు. ఈ పరిణామాల వెనుక ఒక సినీ నిర్మాత, సినిమా హాళ్లున్న ఒక రాజకీయ నాయకుడి ప్రమేయం ఉందని సినీ వర్గాలు చెబుతున్న నేపథ్యంలో ఈ కోణంలోనూ విచారణ జరిపించాలని పవన్ కల్యాణ్ సూచించారు. కారకుల్లో జనసేన వారున్నా చర్యలకు వెనుకాడొద్దని స్పష్టం చేశారు.

'నిర్మాతలు, దర్శకులు, నటులు.. ఎవరినైనా సరే బెదిరింపు ధోరణిలో దారికి తెచ్చుకుని వ్యాపారాలు కొనసాగించాలనే అనారోగ్య వాతావరణానికి తావు లేకుండా సినిమా పరిశ్రమ కొనసాగే ప్రోత్సాహకర పరిస్థితులను ప్రభుత్వం తీసుకువస్తుంది. ఈ విషయాన్ని తెలుగు చలనచిత్ర వాణిజ్య మండలి, నిర్మాతల మండలి, మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్, దర్శక సంఘాలకు తెలియజేయాలి. త్వరలో ప్రభుత్వం సమగ్ర సినీ విధానం ప్రకటించనున్న క్రమంలో వారి నుంచి సలహాలు, సూచనలు స్వీకరించాలి' అని ఉప ముఖ్యమంత్రి దుర్గేష్‌ను కోరారు.

**జనసేన రాజమహేంద్రవరం నగర ఇన్‌ఛార్జి సస్పెన్షన్**

జనసేన రాజమహేంద్రవరం నగర అధ్యక్షుడు అత్తి సత్యనారాయణను ఆ పదవి నుంచి తొలగించడంతో పాటు పార్టీ సభ్యత్వం రద్దు చేసినట్లు పార్టీ క్రమశిక్షణ కమిటీ అధ్యక్షుడు వేములపాటి అజయ్‌కుమార్ తెలిపారు. రాష్ట్రంలో సినిమా థియేటర్ల బంద్ పిలుపు నిర్ణయంలో భాగస్వామిగా ఉన్నట్లు ఆరోపణలు వచ్చినందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయనకు పంపిన లేఖలో పేర్కొన్నారు. ఈ ఆరోపణల్లోని నిజానిజాలు నిరూపించుకునే వరకు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని సత్యనారాయణకు సూచించారు.

# మహానాడును లోకేష్ మలుపు తిప్పాడు






కితాబునిచ్చారు. భవిష్యత్తు కోసమే ఆ శాసనాలని అన్నారు. ఈ ఆరు శాసనాలు సరికొత్త చరిత్రకు నాంది అని చెప్పారు. ఆర్థికంగా కార్యకర్తలను బలోపేతం చేసే దిశగా ఆలోచిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కార్యకర్తలకే పెద్దపీట వేస్తామని చెప్పారు. మహిళలను ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. మహానాడులో రెండో రోజు ప్రసంగిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వివేకా హత్య కేసులో నారాసుర రక్త చరిత్ర అంటూ తనపై నెపం మోపాలని చూశారని వైసీపీపై మండిపడ్డారు. ఏమీ తెలియనట్టు గుండెపోటుగా చిత్రీకరించే ప్రయత్నం చేశారని దుయ్యబట్టారు. మెదడు చితికిపోయేలా వివేకాను దారుణంగా నరికి చంపారని అన్నారు. నేరస్తుల ఆటలు సాగబోవని చెప్పారు. కోవర్టుల పట్ల పార్టీ నేతలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. టీడీపీలో వర్గపోరు అంటూ వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని విమర్శించారు. ఖబడ్దార్... మీ ఆటలు నా దగ్గర సాగవు అంటూ వార్నింగ్ ఇచ్చారు. సోషల్ మీడియాలో మహిళలపై అనుచిత పోస్టులు పెట్టేవారి తాట తీస్తామని హెచ్చరించారు. ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేసి రైతులకు అండగా ఉంటామని చంద్రబాబు చెప్పారు. బనకచర్ల ప్రాజెక్ట్ పూర్తి చేసి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తామని తెలిపారు. ఆగస్ట్ నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తామని చెప్పారు. కార్యకర్తలే టీడీపీ అధినేత అనేది టీడీపీ సిద్ధాంతమని తెలిపారు. వలస పక్షులు వస్తుంటాయి, పోతుంటాయని... కార్యకర్తలే శాశ్వతంగా ఉంటారని చెప్పారు. బడుగు, బలహీన వర్గాలకు పదవులు ఇచ్చిన ఘనత టీడీపీదేనని అన్నారు. లక్ష మంది డ్వాక్రా మహిళలను పారిశ్రామికవేత్తలుగా చేస్తామని చెప్పారు.

# రేషన్ షాపుల వెరిఫికేషన్, ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 28)

రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జూన్ 1వ తేదీ నుంచి రేషన్ షాపుల ద్వారా రేషన్ పంపిణీని చేపడుతున్న నేపథ్యంలో అందుకు అనుగుణంగా జిల్లాలో రేషన్ షాపుల వెరిఫికేషన్, ఆన్‌లైన్ ప్రక్రియను ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పౌర సరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఒంగోలు మండల పరిధిలోని చెరువుకొమ్ముపాలెంలో ఏర్పాటుచేసిన రేషన్ షాపును సందర్శించి రేషన్ షాపు వెరిఫికేషన్, ఆన్ లైన్ ప్రక్రియను, సరఫరా చేసిన స్టాక్‌ను స్వయంగా పరిశీలించి, ఎంతమంది కార్డు దారులు ఉన్నారు. ఎంత రేషన్ సరఫరా చేసారు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జూన్ 1వ తేదీ నుండి రేషన్ షాపుల ద్వారా రేషన్ పంపిణీని చేపడుతున్న నేపథ్యంలో రేషన్ కార్డుదారులకు రేషన్ షాపుల ద్వారా రేషన్ పంపిణీ చేస్తున్న విషయాన్ని తెలియచేయాలని రేషన్ షాపు డీలర్‌లను ఆదేశించారు. అలాగే జిల్లాలో రేషన్ షాపుల వెరిఫికేషన్, ఆన్ లైన్ ప్రక్రియను ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా పౌర సరఫరా శాఖాధికారిని ఆదేశించారు. రేషన్ షాపుల ఆన్ లైన్ నమోదు ప్రక్రియ పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట ఒంగోలు ఆర్‌డిఓ లక్ష్మీ ప్రసన్న, ఒంగోలు తహసీల్దార్ మధుసూదనరావు, పౌర సరఫరాల శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# ఉగ్రవాదమే పాకిస్థాన్ యుద్ధనీతి

ఉగ్రవాదుల 9 స్థావరాలను గుర్తించి కేవలం 22 నిమిషాల్లో ధ్వంసం చేశాం. ఈసారి కెమెరాలు కూడా ఏర్పాటు చేశాం. మనవారే ఎవరైన సాక్ష్యం అడిగితే ఇవ్వటానికి. ఇప్పుడు మనం సాక్ష్యాలు ఇవ్వాల్సిన అవసరం లేకుండా అక్కడివారే ఇస్తున్నారు. 1947లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు కశ్మీర్‌లో ప్రవేశించిన ముజాహిదీన్‌లను హతమార్చి ఉంటే ప్రస్తుత పరిస్థితి తలెత్తిదికాదు. ఆ సమయంలో భారతమాతను రెండు భాగాలుగా చేశారు. అదే రోజు రాత్రి పాక్ సహకారంతో కశ్మీర్‌పై ముజాహిదీన్ల రూపంలో మొదటి ఉగ్రవాద దాడి జరిగింది. అప్పుడే కశ్మీర్‌లోని కొంత భాగాన్ని పాకిస్థాన్ స్వాధీనం చేసుకుంది. ఆ ప్రాంతాన్ని తిరిగి స్వాధీనం చేసుకునే వరకూ భారత సైన్యాన్ని నిలువరించరాదని అప్పటి కేంద్ర హోంమంత్రి సర్దార్ పటేల్ అభిప్రాయపడ్డారు.

ఆయన సలహాను పట్టించుకోలేదు(అప్పటి ప్రధాని నెహ్రూను ఉద్దేశించి). దీంతో వారు (పాకిస్థాన్, దాని మద్దతు గల ఉగ్రవాదులు) రక్తం రుచి చూశారు. అప్పటి నుంచి అదే పరిస్థితి కొనసాగుతోంది. పహల్గాం ఉగ్రదాడి వాటిల్లో ఒకటి.

**"సింధూ' ఒప్పందాన్ని పక్కన పెడితేనే పాక్‌కు చెమటలు'**

దౌత్యపరమైన కొన్ని ఆటలు ఆడినప్పటికీ పాకిస్థాన్.. భారత సైనికశక్తి దెబ్బను పదేపదే రుచి చూసింది. మూడు యుద్ధాల్లో మన బలగాలు పాక్‌ను మట్టికరపించాయి. ప్రత్యక్ష యుద్ధంలో మనదేశంపై పాక్ గెలవలేదని రూఢీ అయ్యింది. తన పరిమితులెరిగిన దాయాది పరోక్ష యుద్ధాన్ని ఎంచుకుని, శిక్షణ పొందిన ఉగ్రవాదులను మనపైకి ఉసిగొల్పుతోంది. యాత్రికులు సహా అమాయకులైన పౌరులను లక్ష్యంగా చేసుకుంటోంది. సింధు జలాల ఒప్పందాన్ని మనదేశం కేవలం పక్కన పెట్టేసరికే దాయాదికి చెమటలు పడుతున్నాయి. అందరి అభివృద్ధి సంక్షేమాన్ని మనదేశం కోరుకుంటుంది. విపత్కర పరిస్థితుల్లో సహకారాన్ని అందిస్తుంది. అయినా మనం హింసాత్మక దాడుల బాధితులుగా మారాం. శరీరం ఎంత దృఢంగా ఉన్నా ఓ ముల్లు గుచ్చుకుంటే చాలు ఎప్పుడూ నొప్పి కలుగుతూనే ఉంటుంది. ఉగ్రవాద ముల్లును తొలగించాలని మనదేశం నిర్ణయించుకుంది. అత్యంత దృఢనిశ్చయంతో ఆ కార్యాన్ని నిర్వహించింది.

**'11 ఏళ్లలో నాలుగో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఎదిగాం'**

2014లో నేను అధికారం చేపట్టేనాటికి అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో 11వ స్థానంలో ఉన్న మన దేశం..కొవిడ్-19 మహమ్మారి, పొరుగుదేశాలతో సమస్యలు, ప్రకృతి విపత్తులు ఎదురైనా గడచిన 11 ఏళ్లలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాం. మూడో స్థానానికి చేరేందుకు రెండు, మూడో తరగతి నగరాల అభివృద్ధిపై దృష్టి సారించాలి. ఆపరేషన్ సిందూర్‌ను ఉద్యమంగా ప్రజలంతా ఉద్యమంగా తీసుకోవాలి. విదేశీ వస్తువులను పక్కనపెట్టి దేశీ ఉత్పత్తులనే కొనుగోలు చేస్తే అది దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. ఆ విధంగానే మన దేశం అభివృద్ధి చెందిన దేశంగా అవతరిస్తుంది" అని ప్రధాని మోదీ తెలిపారు.

**త్రివర్ణ పతకాలతో స్వాగతం**

అంతకుముందు ప్రధాని నరేంద్ర మోదీ గాంధీనగర్‌లో భారీ రోడ్‌షో నిర్వహించారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావటంతో ప్రధానిని అభినందించేందుకు ప్రజలు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. రాజ్‌భవన్ నుంచి ప్రారంభమైన రోడ్‌షో మహాత్మామందిర్ వరకు సాగింది. రోడ్డు పొడవునా వేలాదిగా బారులు తీరున ప్రజలు త్రివర్ణ పతకాలతో ప్రధానికి స్వాగతం పలికారు.

రెండ్రోజుల గుజరాత్ పర్యటనలో భాగంగా గాంధీనగర్‌లో చేపట్టిన రోడ్‌షో నాల్గోది. వడోదర, భుజ్, అహ్మదాబాద్‌లో సోమవారం ప్రధాని రోడ్‌షో నిర్వహించారు. గతనెల 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా సైన్యం నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం తర్వాత తొలిసారి సొంత రాష్ట్రానికి వెళ్లిన ప్రధాని మోదీకి ప్రజలు బ్రహ్మరథం పట్టారు.

# గ్రంథాలయంలో లెమన్ అండ్ స్పూన్ పోటీలు





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మే 28)

ఉలవపాడు శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణా తరగతుల్లో భాగంగా బుధవారం రోజున విద్యార్థులతో ముందుగా పుస్తక పఠనం చేపించి అనంతరం పిల్లల్లో దాగివున్న ప్రతిభను వెలికితీసే క్రమంలో వారికి లెమన్ , స్పూన్ పోటీలు నిర్వహించారు. అనంతరం వారికి స్నాక్స్ డ్రింక్స్ అందజేశారు. ఈ సమ్మర్ క్యాంపు అయిపోయే వరకు పిల్లలు ఇలానే గ్రంథాలయాన్ని బాగా ఉపయోగించుకోవాళ్లని గ్రంథపాలకుడు వారికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 30 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలియజేశారు. స్టోరీ టెల్లింగ్ ఫ్యాకల్టీ యాక్టివిటీస్‌లో యు భాస్కరరాజ పాల్గొన్నారు.

# బాలల ఆశ్రమాలు, సంరక్షణ కేంద్రాలు చట్ట ప్రకారం నడిపేలా పర్యవేక్షించాలి

## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, మే 28)



బాలల ఆశ్రమాలు, సంరక్షణ కేంద్రాలు చట్ట ప్రకారమే నడిపేలా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. సిసిఐఆర్సి జిల్లా కమిటీ సమావేశం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బుధవారం జరిగింది. బాలల సంరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో 23 బాలల ఆశ్రమాలు, సంరక్షణ కేంద్రాల లైసెన్సుల పునరుద్ధరణకు సంబంధించిన దస్త్రాలు పునః పరిశీలన చేయాలన్నారు. ఆ సంస్థల పనితీరుపై క్షేత్రస్థాయిలో విచారించిన అధికారులు కమిటీకి నివేదించారు. కమిటీలోని సభ్యులైన జిల్లా అధికారులు సంబంధిత దస్త్రాల నివేదికను పరిశీలన చేయాలన్నారు. కమిటీ నివేదికను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు.



అనాధ బాలలకు ఆశ్రయం కల్పించే సంస్థలలో మౌలిక సదుపాయాలు, కనీస వసతులు, సిబ్బంది పనితీరు, అందిస్తున్న సేవలు, సంబంధిత దస్త్రాలను పరిశీలించిన తదుపరి లైసెన్సులు ఇవ్వాలన్నారు. శిశు గృహంలో ఆశ్రయం పొందుతున్న అనాధ శిశువులను దత్తతుతో తల్లిదండ్రుల వద్దకు చేర్చాలన్నారు. ఇందు కొరకు సిడబ్ల్యూసి అనుమతులు పొందాలన్నారు. బాలల సంక్షేమం, సంరక్షణ ప్రభుత్వమే బాధ్యత వహిస్తున్నారు. వారి హక్కులకు భంగం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జువెనల్ జస్టిస్ సంక్షేమ ప్రొబిషన్ అధికారిని సౌందర్య, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి రాధా మాధవి, కమిటీలోని సభ్యులైన వివిధ శాఖల జిల్లా అధికారులు, డిసిపిఓ పురుషోత్తమరావు, బాలల సంరక్షణ, సంక్షేమ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయుడు ఎన్టీఆర్

## ఎంపీడీవో సుజాత

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మే 28)



స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో డాక్టర్ పి సుజాత ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలుగుజాతి గర్వించదగ్గ మహనీయుడు ఎన్టీఆర్ అని, సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే అక్షరసత్య ,ఆలోచన , రెండు రూపాయలకి కిలో బియ్యం మహిళలకు ఆస్తి హక్కుల్లో వాటా, విద్య అవకాశాల విస్తరణలో భాగంగా ఎంసెట్ ప్రవేశపరీక్షను ప్రారంభించడం, ఆయన స్థాపించిన బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ప్రజాసేవలో ఆయన విజన్ ఈరోజుకి కొనసాగుతుందని ఆయన జయంతి సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కే నాగేశ్వరరావు, ఎంఈఓ లు రవిచంద్రబాబు, హరిబాబు, ఏపీవో సుధాకర్, ఏపీయం శ్రీనివాసరావు, అంగన్వాడి సూపర్వైజర్ రమాదేవి ఆయా శాఖ అధికారులు పాల్గొన్నారు.

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
3 | 29.05.25 గురువారం



# చంద్రబాబునాయుడు కి శుభాకాంక్షలు

(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, మే 28)
కడపలో జరుగుతున్న మహానేడు వేదికగా రెండో రోజు కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడిగా మరో మారు ఏకగ్రీవంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికయ్యారు. (తరువాయి 4లో...)

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# తెలుగు ప్రజల మనస్సులో చిరస్థాయిగా నిలిచిన ఎన్టీఆర్

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 28)
దేశ స్థాయిలోనే గాక ప్రపంచ స్థాయిలో తెలుగు వారికి ఒక గుర్తింపు తీసుకురావడంలో గాని, పరిపాలనలో అనేక సంస్కరణలు తీసుకు వచ్చి మండల వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకు పాలన తీసుకురావడంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు కృషి తెలుగు ప్రజల మనస్సులో చిరస్థాయిగా నిలిచిపోయారని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అన్నారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకొని బుధవారం ఒంగోలు కలెక్టరేట్‌లోని పిజిఆర్‌ఎస్ హాల్లో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇండియన్ సినిమా రంగంలో తెలుగు సినిమా రంగానికి, తెలుగు బాషకు, తెలుగు సాంస్కృతిక రంగానికి మంచి గుర్తింపు రావడానికి, అలాగే పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం తేవడంతో పాటు మండల వ్యవస్థ, 2 రూపాయలకే కిలో బియ్యం వంటి అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన ఘనత స్వర్గీయ నందమూరి తారక రామారావుకి దక్కుతుందన్నారు. మహిళా సాధికారత కోసం వారు తీసుకువచ్చిన స్వయం సహాయక సంఘాలు వ్యవస్థ దేశానికే ఒక మంచి ఉదాహరణగా పునాది వేసిన ఘనత స్వర్గీయ నందమూరి తారక రామారావుకి దక్కుతుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో దేశంలో అబివృద్ధి చెందిన రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉందంటే ఆనాడే స్వర్గీయ స్వర్గీయ నందమూరి తారక రామారావు మంచి పునాది వేశారని కలెక్టర్ అన్నారు. దేశంలో పేదరికంగా లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తీర్చిదిద్దేలా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పి.4 కార్యక్రమం ద్వారా కృషి చేస్తున్నారన్నారు. నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకుని వారి ఆశయాలకు అనుగుణంగా దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలిపేలా రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ మాట్లాడుతూ ఈ రోజు అధికారికంగా మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని జరుపుకోవడం హర్షణీయమన్నారు. ఒక కళాకారుడుగా, సినీ హీరోగా అనేక రకాల పాత్రలను పోషిస్తూ పౌరాణిక సన్నివేశాలు పోషిస్తూ, తెలుగు ప్రజల మనస్సులో చిరస్మరణీయుడుగా నిలిచిపోయిన వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అన్నారు. అలాగే రాజకీయ రంగ ప్రవేశం చేసి పరిపాలనలో తనకంటూ విశిష్టమైన గుర్తింపు తెచ్చుకుని పాలనా సంస్కరణలకు శ్రీకారం చుట్టి ప్రజల వద్దకు పాలన తీసుకురావడం జరిగిందన్నారు. మండల వ్యవస్థను తీసుకు రావడం, మద్యపాన నిషేధం, రూ.2లకే కిలో బియ్యం, విద్య, వైద్య రంగంలో అనేక మార్పులు, రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు వంటి అనేక సంస్కరణలు తీసుకు రావడం జరిగిందని, 2 రూపాయలకే కిలో బియ్యం ఒక మైలు రాయిగా నిలిచిపోయిందని, ఈ పథకాన్ని నేడు దేశ వ్యాప్తంగా అమలు చేస్తున్నదని అన్నారు. తెలుగు ప్రజలు ఎక్కడవున్నా సరే మొదటిగా ఉండాలి, ప్రపంచంలో తెలుగు ప్రజలకు మంచి గుర్తింపు ఉండాలని వారి ఆకాంక్ష అని అన్నారు. వారి ఆశయాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా వారు కలలు కన్న సమాజం వైపు యువత పయనించాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ సందర్భంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు జీవిత చరిత్ర పై సమాచార పౌర (తరువాయి 4లో...)

# భూములు, పర్యావరణాన్ని పరిరక్షించాలి

## అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, మే 28)
జల వనరుల సమీపంలోని భూములు, పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చెప్పారు. తడి భూమి సంరక్షణ జిల్లాస్థాయి కమిటీ సమావేశం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బుధవారం జరిగింది. తడి భూమి సంరక్షణపై కమిటీలోని అధికారులు బాధ్యత వహించాలని కలెక్టర్ తెలిపారు. జలవనరులను సంరక్షిస్తేనే తడి భూమిని భద్రంగా ఉంచగలమన్నారు. భావితరాలకు జల వనరులు, వాటి వెంట ఉండే తడి భూమిని సంరక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. తడి భూములను సంరక్షించాలని సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలను విధిగా



4



# డీజీపీని కలిసిన ఎస్పీ దామోదర్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 28)
విజయవాడ నుంచి కడపకు వెళుతున్న రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్త మార్గమధ్యంలో ఒంగోలు జిల్లా పోలీస్ కార్యాలయంలోని పోలీస్ గెస్ట్ హౌస్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా డిజిపిని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్, పోలీసు అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. డీజీపీతో పాటు ఇంటెలిజెన్స్ అడిషనల్ డీజీపీ మహేష్ చంద్ర లడ్డా, అడిషనల్ డీజీపీ (లా అండ్ ఆర్డర్) ఎన్ మధుసూదనరెడ్డిలకు కూడా బొకేలు అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె నాగేశ్వరరావు, ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ కెవి రాఘవేంద్ర, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు టు టౌన్ సీఐ శ్రీనివాసరావు, ఒంగోలు తాలూకా సిఐ విజయకృష్ణ, ఒంగోలు రూరల్ సీఐ యన్ శ్రీకాంత్ బాబు, ఆర్ఐ సీతారామిరెడ్డి, ఎస్ఐలు, సిబ్బంది ఉన్నారు.



4



# జిల్లాను సస్యశ్యామలం చేసేలా పథకాల అమలు పై దృష్టి పెట్టాలి

## కేంద్ర ప్రభుత్వ నోడల్ అధికారులు వాగేష్ తివారీ, డాక్టర్ దినేష్ కుమార్ పెరివాల్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 28)
సవాళ్ళను అధిగమించి జిల్లాను సస్యశ్యామలం చేసేలా పథకాలను అమలు చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జలజీవన్ మిషన్ కేంద్ర ప్రభుత్వ నోడల్ అధికారులు వాగేష్ తివారీ, డాక్టర్ దినేష్ కుమార్ పెరివాల్ చెప్పారు. జలజీవన్ మిషన్ కింద జిల్లాలో చేపట్టిన పనులను పరిశీలించేందుకు వచ్చిన వీరు జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియాతో కలిసి బుధవారం సంబంధిత అధికారులతో ప్రకాశం భవనంలో సమావేశం నిర్వహించారు. ఆర్‌డబ్ల్యూఎస్‌ఈ బాలశంకర రావు మాట్లాడుతూ జేజేఎం పనుల పురోగతిని పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. జిల్లాలోని నీటి వనరులు, నీటి పరీక్షా కేంద్రాలు, పైపు లైన్లు, కుళాయి కనెక్షన్ ల గురించి తెలియజేశారు. డీడబ్ల్యూఎంఏ జోసఫ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా బౌగోళిక పరిస్థితిని, వర్షపు నీటిని ఒడిసి పట్టేందుకు, భూగర్భ నీటి మట్టాన్ని, పచ్చదనాన్ని పెంచేందుకు, నీటి వనరుల మరమ్మతులకు చేపట్టిన చర్యలను వివరించారు. ఫారం పాండ్స్, కమ్యునిటి వాటర్ హార్వెస్టింగ్ పాండ్స్, రూఫ్ వాటర్ హార్వెస్టింగ్, కందకాలు, సోక్ పిట్స్, తదితర నిర్మాణాల వలన కలిగిన ప్రయోజనాలను వివరించారు. జిల్లా కేంద్రంలోని తమ కార్యాలయంలో జల శక్తి కేంద్రాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. డ్వామాతో పాటు ఆర్‌డబ్ల్యూఎస్ ఇరిగేషన్, గ్రౌండ్ వాటర్ శాఖల సిబ్బంది ఈ కేంద్రంలో అందుబాటులో ఉంటారని, ప్రజలకు అవసరమైన సమాచారాన్ని అందిస్తారని ఆయన తెలిపారు. గ్రౌండ్ వాటర్ డీడీ విద్యాసాగర్ మాట్లాడుతూ 2023-24 నీటి సంవత్సరంలో జిల్లాలోని 12 మండలాలలోని 93 గ్రామాలను పరిమితికి మించి భూగర్భ జలాలను వాడినట్లుగా గుర్తించామన్నారు. అయితే జిల్లా యంత్రాంగం చేపట్టిన చర్యల వలన భూగర్భ నీటి మట్టం ఏడాదిలోనే సగటున 3 మీటర్లు పెరిగిందన్నారు.

దీనిపై వాగేష్ తివారీ స్పందిస్తూ జిల్లాలోని క్షేత్రస్థాయి పరిస్థితిని పరిశీలించేందుకు ఈ నెల 29,30 వ తేదీలలో గొట్టిపడియ ఇన్టేక్ వెల్‌తో పాటు వివిధ ప్రాంతాలలో పర్యటిస్తానన్నారు. ఇందులో భాగంగా ముందుగా జిల్లా వ్యాప్తంగా ఉన్న పరిస్థితిని తెలుసుకునేందుకు ఉన్నత స్థాయిలో ఈ సమావేశం నిర్వహించినట్లు చెప్పారు. బౌగోళిక పరిస్థితుల వలన సమస్యలు ఎదురవుతున్నా వాటిని సవాలుగా తీసుకుని సాగు, తాగు నీటి పరంగా ప్రజలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డీపీవో గొట్టిపాటి వెంకటనాయుడు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస రావు, ఇతర అధికారులు, థర్డ్ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.



# డీజీపీని కలిసిన ఎస్పీ దామోదర్



## చంద్రబాబునాయుడు కి శుభాకాంక్షలు

ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా ప్రజాప్రతినిధులు మంత్రులు డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయస్వామి, గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్ రావు, కందుల నారాయణరెడ్డి, ఉగ్ర నరసింహారెడ్డి, ఎంఎం కొండయ్య, దర్శి టిడిపి ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి, ఎర్రగొండపాలెం ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, ఏపి పర్యాటక శాఖ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీలు కలిసి చంద్రబాబునాయుడు కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## భూములు, పర్యావరణాన్ని పరిరక్షించాలి

పాటించాల్సి ఉందన్నారు. జిల్లాలో 601 తడి భూములు ఉన్నాయన్నారు. అటవీ ప్రాంతంలో 42 ఉండగా, రెవిన్యూ పరిధిలో 53, జల వనరుల శాఖ పరిధిలో 230, మత్స్యశాఖ, పరిధిలో 76 ఉండగా, పంచాయితీ, ఆర్డబ్ల్యూఎస్ పరిధిలో 128 చెరువులు ఉన్నాయన్నారు. ఉప్పు ప్రాంతాలలో మూడు, సిద్ధంగా నాలుగు చెరువులు ఉన్నాయన్నారు. అలాంటి తడి భూములను వాణిజ్య అవసరాలకు వినియోగించరాదన్నారు. అలాంటి భూముల చుట్టూ రసాయనాల వినియోగం నిషేధమన్నారు. ఆ ప్రాంతాలలో చెత్త వేయడం, వ్యర్థాలను కుప్పగా వేయరాదన్నారు. పక్షులను చంపడం, జీవాల ఖలేబరాలను సమీపంలో వేయరాదన్నారు. ఆక్వా సాగు, ప్రాసెసింగ్ యూనిట్లు, రసాయనాలు వెలువడే ఫ్యాక్టరీలు ఆ ప్రాంతాల్లో నిషేధం అన్నారు. సుప్రీంకోర్టు జారీచేసిన ఆదేశాలను అధికారులు పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. కమిటీలో రెవిన్యూ శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, జల వనరుల శాఖ, పంచాయతీ శాఖ అధికారులను చేర్చాలని ఆదేశించారు. ముఖ్యంగా సముద్ర తీరా ప్రాంతాలలోని తడి భూములలో మడ అడవులను వృద్ధి చేయాలన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల అమలుకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని అటవీ శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో అటవీశాఖ అధికారి వినోద్ కుమార్, కమిటీలోని సభ్యులైన వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల మనస్సులో చిరస్థాయిగా నిలిచిన ఎన్టీఆర్







సంబంధాల శాఖ ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను జిల్లా కలెక్టర్, అధికారులు, ప్రజలు ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్వర్గీయ నందమూరి తారక రామారావు సినీ రంగ పరంగా, పాలనా పరంగా చేసిన సేవలను కృషిని కొనియాడారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలో పాల్గొన్న వారికి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యు అధికారి చిన ఓబులేసు, ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర రావు, మెప్మా పీడీ శ్రీహరి, సెట్నల్ సీఈఓ శ్రీమన్నారాయణ, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.









# మహానాడుకు తరలి వెళ్లిన టిడిపి నాయకులు ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

### విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన వక్కలగడ్డ

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, మే 28)**

టిడిపి మహానాడులో పాల్గొనేందుకు రాష్ట్ర టిడిపి వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున రావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం ఉదయం కడప నగరంకు బయలుదేరారు. ముందుగా దోర్నాల సెంటర్లో వున్న స్వర్గీయ ఎన్టీఆర్ 102వ జయంతి కార్యక్రమం సందర్భంగా ఆయన విగ్రహానికి వక్కలగడ్డ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మ గౌరవం కోసం తెలుగు దేశం పార్టీని స్థాపించి కేవలం 9 నెలలోనే రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తెచ్చిన ఘనత నందమూరి తారక రామారావుకే దక్కిందని గుర్తు చేశారు. ఎన్టీఆర్ ఆశయాలే లక్ష్యంగా నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలన కొనసాగిస్తూ ముందుకు వెళుతున్నారని ఆయన అన్నారు. మార్కాపురం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో మహానాడుకు పెద్ద ఎత్తున పార్టీ క్యాడర్ తరలి వెళుతుందని ఆయన అన్నారు. రాష్ట్ర భవిష్యత్తుకు ఆశా కిరణం లోకేష్ అని, అందువల్ల టిడిపి క్యాడర్ అంతా యువ నేత లోకేష్ పార్టీ పగ్గాలు చేపట్టాలని ఆశిస్తుందని టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జునరావు అన్నారు. వక్కలగడ్డ మల్లికార్జునరావుతో పాటు మహానాడు కు వెళ్లిన వారిలో టిడిపి బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి పి.లక్ష్మీ నారాయణ,పార్టీ పట్టణ అధ్యక్షులు పఠాన్ ఇబ్రహీం, నాయకులు పఠాన్ హుస్సేన్ ఖాన్, సయ్యద్ గఫార్, లఘువరపు శ్రీనివాస్ తదితర నాయకులు ఉన్నారు.

# ఏపీని మొదటి స్థానంలో నిలపడమే ఎన్టీఆర్‌కు మనం ఇచ్చే ఘన నివాళి



**జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా**

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 28)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని, దేశ, ప్రపంచ స్థాయిలో మొదటి స్థానంలో నిలపడమే స్వర్గీయ నందమూరి తారక రామారావుకి మనం ఇచ్చే ఘనమైన నివాళి అని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకుని బుధవారం ఉదయం ఒంగోలు అద్దంకి బస్టాండ్ సెంటర్లో గల నందమూరి తారక రామారావు విగ్రహానికి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలక్రిష్ణ, పిడిసిసి బ్యాంకు చైర్మన్ గా నియమితులైన డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, తెలుగుదేశంపార్టీ నాయకులతో కలసి



స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకుని ఈ రోజు వారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వీరి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించారన్నారు. వీరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసిన సేవలను, సినీ రంగ అభివృద్ధికి చేసిన కృషిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ఆంధ్రరాష్ట్ర అభివృద్ధి లో భాగస్వాములు కావాలన్నారు. అభివృద్ధి పథంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలో మొదటి స్థానంలో నిలపడమే వారికి మనం ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండవ మురళీకృష్ణ, ముత్తన్న శ్రీనివాసరావు, తిప్పరపల్లి రవితేజ, చిరంజీవి, పాలపర్తి లక్ష్మీనారాయణ, బోడపాటి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.





# ఎన్టీఆర్ జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ జె వెంకటమురళి

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, మే 28)**





స్వర్గీయ నందమూరి తారక రామారావు జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శం తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. స్థానిక బాపట్ల కలెక్టర్ కార్యాలయంలోని ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 102 జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటమురళి మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ జయంతిని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించడం జరిగిందన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ రైతు కుటుంబంలో జన్మించి అంచెల అంచెలగా ఎదిగిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్టీఆర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అన్నారు.తెలుగు ప్రజల హృదయాలలో ఎన్టీఆర్ స్థిరస్థాయిగా నిలిచిపోయరని చెప్పారు. ఎన్టీ రామారావు పేద ప్రజల కోసం రెండు రూపాయలకే కిలో బియ్యం ప్రవేశపెట్టిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. ఎన్టీఆర్ రాజకీయంగా ప్రవేశం తరవాత పేద ప్రజలు ఆత్మవిశ్వాసం కోల్పోకుండా ప్రజలలో ధైర్యం నింపారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు పనిచేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రాధా మాధవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# యోగాంధ్రలో సభ్యత్వ నమోదు లక్ష్యాలు చేరుకోవాలి



జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, మే 28)**

యోగాంధ్రలో సభ్యత్వ నమోదు లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమాలు, సభ్యత్వ నమోదుపై జిల్లా మండల స్థాయి అధికారులతో బుధవారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. యోగాంధ్ర కార్యక్రమాలు బాపట్ల జిల్లాలో జయప్రదంగా నిర్వహించడానికి ట్రైనర్లకు సమర్థంగా శిక్షణలు ఇవ్వాలని కలెక్టర్ చెప్పారు. సభ్యత్వ నమోదు, ట్రైనర్ల శిక్షణ కార్యక్రమాలపై నిర్లప్తంగా ఉండరాదని ఆదేశించారు. జూన్ 21వ తేదీన మెగా డే నిర్వహిస్తున్న నేపథ్యంలో జిల్లాలో ఆరు లక్షల 31,435 మందిని సభ్యులుగా చేర్చాల్సి ఉండగా ప్రస్తుతం ఒక లక్ష 21,213 మంది సభ్యుల య్యారన్నారు. సభ్యత్వ నమోదు జాప్యంపై మండల స్థాయిలోని అధికారులను ప్రశ్నించారు. 35 మంది యోగా గురువులను ఎంపిక చేశామన్నారు. యోగా గురువులు 180 మంది మాస్టర్ ట్రైనర్లకు జిల్లా స్థాయిలో శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. మాస్టర్ ట్రైనర్లకు ఈ నెల 29 నుంచి జూన్ రెండో తేదీ వరకు శిక్షణలు కొనసాగుతాయన్నారు. మండల స్థాయిలో ఈనెల 31వ తేదీ నుంచి జూన్ 3వ తేదీ వరకు శిక్షణలు ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం సచివాలయాల సిబ్బందికి, సభ్యులుగా తమ పేర్లు నమోదు చేసుకున్న వారికి జూన్ 3 నుంచి 18వ తేదీ వరకు శిక్షణలు ఇవ్వాలని సూచించారు. జాతీయ స్థాయి కార్యక్రమం విశాఖపట్నంలో నిర్వహిస్తున్నందున అక్కడకు వెళ్లే వారిని ఎంపిక చేసి శిక్షణ ఇవ్వాలన్నారు. జిల్లాలో 477 గ్రామ, వార్డు సచివాలయాలు ఉన్నాయన్నారు. అందులో 3,500 మంది సచివాలయాల సిబ్బంది వి ద ం ల ం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఒక్కొక్కరూ 300 మందిని సభ్యులుగా చేర్చాలని ఆదేశించారు. మాస్టర్ ట్రైనర్లకు సచివాలయాల సిబ్బందిని మ్యాపింగ్ చేయాలన్నారు. వైద్య ఆరోగ్య, ఆయుష్, సెర్ప్, మెప్మా, పి ఆర్ అండ్ ఆర్ డి, క్రీడా ప్రాధికార సంస్థ, రవాణా శాఖలకు నిర్దేశించిన లక్ష్యాల మేరకు సభ్యత్వ నమోదు చేపట్టాలన్నారు. అధికారులు, క్షేత్రస్థాయిలో సిబ్బంది నిర్లిప్తంగా వ్యవహరిస్తే వారిపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయన్నారు. యోగా డే ముగిసే వరకు బాపట్ల పట్టణంలో భావన్నారాయణ స్వామి దేవస్థానం ఎదురుగా ఉన్న రథం బజారులో ప్రతిరోజు యోగా శిక్షణలు నిర్వహించాలని కలెక్టర్ చెప్పారు. పట్టణ కేంద్రాలు, మండలాలు, గ్రామాలలో జరిగే కార్యక్రమాలను ఎప్పటికప్పుడు యోగాంధ్ర వెబ్ సైట్ లో ఉదయం 8:30 నుంచి 9:30 గంటల లోపు ఫోటోలు, వివరాలను నిక్షిప్తం చేయాలన్నారు. కళాశాలలు, పాఠశాలల్లో విద్యార్థులకు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో వివిధ రకాల పోటీలు నిర్వహించాలన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ నగదు పంపిణీ ప్రక్రియను ఈ నెల 31వ తేదీన ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. జూన్ ఒకటో తేదీన ఆదివారం సెలవు దినం కావడంతో ముందు రోజు పింఛన్ పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ విషయాన్ని లబ్ధిదారులకు తెలియపరచాలన్నారు. 30వ తేదీ రోజునే బ్యాంకుల నుంచి నగదు డ్రా చేయాలన్నారు. పింఛన్ నగదు పంపిణీలో అక్రమాలకు పాల్పడినా, నగదు పక్కదారి పట్టినా సంబంధిత ఉద్యోగులను విధుల నుంచి తొలగించడం, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. పింఛన్ పంపిణీ ప్రక్రియ జిల్లాలో సజావుగా సాగేలా అధికారులు ప్రణాళికతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో డిఆర్డి ఎపిడి. శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ఎస్ విజయమ్మ, డిపిఓ ప్రభాకర్ రావు, డిటిసి పరంధామరెడ్డి, ఎస్ఎస్ఏ ఏపీసీ నాగిరెడ్డి, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి కె పాల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.




# వినుకొండలో ఘనంగా ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు

## ఎన్టీఆర్ విగ్రహాలకు నివాళులర్పించిన తెలుగుదేశం నేతలు



**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మే 28)**

తెలుగుదేశం పార్టీ స్థాపకుడు, తెలుగుజాతి గర్వించదగ్గ నాయకుడు, దివంగత నందమూరి తారక రామారావు 102వ జయంతిని వినుకొండ పట్టణంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆదేశాల మేరకు బుధవారం పట్టణం పండగ వాతావరణంలో ఈ కార్యక్రమం జరిపారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి, నాయకులు, కార్యకర్తలు ఘన నివాళులర్పించారు. బస్టాండ్ సెంటర్, శివయ్య స్తూపం సెంటర్‌తో పాటు పలు కీలక ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాల వద్ద పూలమాలలు వేసి, ఆయన సేవలు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మాట్లాడుతూ "కూడు, గుడ్డ, నీడ" అనే నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి, పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల్లో రాజకీయ చైతన్యాన్ని తీసుకొచ్చిన ఆయన, తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన నాయకుడని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి, కేవలం తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చి, అద్భుతమైన పాలనతో ప్రజల మన్ననలు పొందారని గుర్తు చేసుకున్నారు. సంక్షేమ పథకాలకు ఆద్యుడైన ఎన్టీఆర్, సామాన్య ప్రజల జీవన ప్రమాణాల పెంచడానికి కృషి చేశారన్నారు. ఈ వేడుకలు ఎన్టీఆర్ ఆశయాలను, విలువలను నీతితో కొనసాగించాలనే సంకల్పాన్ని మరోసారి గుర్తు చేశాయని తెదేపా నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని వంకాయలపాటి పేరయ్య, సమయం ఖాన్, మోటమూరి నరసింహారావు, మేనేజర్ రమేష్, పువ్వాడ కృష్ణ, దాసయ్య, సాయిబా, ప్రశాంత్, కౌన్సిలర్లు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఆయనకు నివాళులర్పించారు.




# తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన వ్యక్తి ఎన్టీఆర్

## జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 28)**

మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఘన నివాళులు అర్పించారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకుని బుధవారం ఉదయం ఒంగోలు అద్దంకి బస్టాండ్ సెంటర్లో గల నందమూరి తారక రామారావు విగ్రహానికి , జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి జిల్లా ఎస్పీ , పోలీస్ అధికారులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎన్టీఆర్ కళారంగంలో తన అద్భుతమైన ప్రతిభతో ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారని, ఆయన పాత్రలు న్యాయం, ధర్మం, పరోపకారం వంటి విలువలను ప్రజల హృదయాల్లో నాటే విధంగా ఉండటం విశేషమన్నారు. సినిమా రంగంలో ఆయన సాధించిన విజయాలు, పౌరాణిక పాత్రలకు ఆయన ఇచ్చిన జీవం అద్భుతమన్నారు. భారతీయ చలనచిత్ర రంగానికి, ముఖ్యంగా తెలుగుభాషా ప్రేక్షకులకు అందించిన సేవలు అపూర్వమైనవినని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కూడా సేవలు అందించారు. రాష్ట్ర ప్రభుత్వం వీరి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించారన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు టు టౌన్ సీఐ శ్రీనివాసరావు,ఒంగోలు తాలూకా సిఐ విజయకృష్ణ,ఒంగోలు రూరల్ సీఐ యన్.శ్రీకాంత్ బాబు, ఆర్ఐ సీతారామిరెడ్డి, ఏఆర్ ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహానటుడు ఎన్టీఆర్‌కు నివాళులర్పించిన దాదా





**(షణ్ముఖ వెలుగు, కంభం, మే 28)**

కంభం మండలం ఎల్ కోట గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి 102 జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ఒంగోలు పార్లమెంట్ ముస్లిం మైనార్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి అతార్ షేక్ హుస్సేన్ (దాదా) ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదవానికి కూడు గూడు నీడ అనే నినాదంతో ఎన్టీఆర్ నిరంతరం పేదల సేవకై పాటుపడ్డారని తెలిపారు. ఆయన జయంతి మహనీయుడు మహా పురుషుడు గొప్ప నాయకుడిని సందర్భంగా ఈ స్మరించుకోవడం తన అదృష్టమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ సయ్యద్ నూరుల్లా ఖాద్రి , మైనార్టీ నాయకులు పటాన్ నాగూర్ అలీ ఖాన్, కంభం పట్టణ ప్రధాన కార్యదర్శి జెడి బాబు, సయ్యద్ ఖాసిం బాషా, నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గని చిన్న వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పచ్చిరొట్ట ఎరువుల వాడక యాజమాన్యం పై అవగాహన



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, మే 28)**

మండలంలోని భూపతిపల్లి గ్రామంలో మండల వ్యవసాయాధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు బుధవారం మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రవేశ పెట్టిన భూసార పరిక్షలు కార్యక్రమం ద్వారా రైతులు వారి యొక్క పొలాల్లో అధిక దిగుబడులు పొందాలన్న, రసాయనిక ఎరువులు వాడకం తగించాలన్న రైతులు ఖచ్చితంగా గ్రామాల్లో ని రైతులు వారి పొలాల్లోని మట్టిని పరీక్ష చేపించుకోవాలని తెలియచేశారు. రైతు పొలంలోని మట్టిలో 12 రకాల పోషకాలపై ల్యాబ్ వారు పరీక్షలు చేసి భూసార పరిక్ష ఫలితాలను ఆర్ఎస్‌కే సిబ్బంది ద్వారా అందజేస్తారు. రైతులు వారి పొలంలోని సూక్ష్మ,స్థూల పోషకాలు ఎంత శాతంలో ఉన్నాయని తెలుస్తోంది. భూసార పరీక్ష ఫలితాల అనుగుణంగా ఎరువులు వాడుకోవాలని తెలిపారు. అలాగే పొలంలో ఆరోగ్యకరమైన పంటలు పండాలంటే భూమి సారవంతంగా ఉండాలి అంటే పచ్చిరొట్ట ఎరువులు ప్రతి రైతు వారి పొలాల్లో వేసుకొని భూమిని సారవంతంగా చేసుకోవచ్చు. ప్రస్తుతం మండలంలోని మన గ్రామ రైతు సేవ కేంద్రాలలో జనములు, జీలుగాలు అందుబాటులో కలవన్నారు. జీలుగలు పూర్తి ధర క్వింటా రూ.12,300, రైతువాట రూ.6150, జనములు-క్వింటా రూ.10,900, రైతువాట రూ.5,450, 50% రాయితీ పై అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈవో బి రమణి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మహానాడుకు తరలిన తెలుగు తమ్ముళ్లు



**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, మే 28)**

కడప జిల్లాలో మూడు రోజులు నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ మహానాడుకు బుధవారం ఉదయం ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జ్ గూడూరు ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు నియోజక వర్గంలో అన్ని మండలాల నుంచి బయలుదేరి వెళ్లారు. సుంకేసుల గ్రామం నుంచి మాజీ ఎంపీపీ చంద్రగుంట్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక వాహనంలో ర్యాలీగా బయలుదేరి వెళ్లారు.

## 30న కరేడుకు రానున్న బిసివై పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్

### 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్, మాజీ ఎంపీటీసీ సభ్యులు మిరియం శ్రీనివాసులు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మే 28)
నెల్లూరు జిల్లా ఉలవపాడు మండలం కరేడు గ్రామానికి భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ 30వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు కరేడు గ్రామ రైతులు ఇండో సోలార్ పరిశ్రమకు వ్యతిరేకంగా ఏర్పాటు చేసుకున్న సభకు రామచంద్ర యాదవ్ హాజరవుతున్నట్లు 139 బీసీ కులాల జేఏసీ చైర్మన్ మాజీ ఎంపీటీసీ సభ్యులు మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో అనివార్య కారణాల వలన రద్దయిన సభను శుక్రవారం నిర్వహిస్తున్నట్లు నెల్లూరు నుంచి తెట్టు గ్రామం నుంచి రామాయపట్నం, చాకిచర్ల మీదుగా కరేడు గ్రామం వస్తున్నట్లు శ్రీనివాస్ తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని ప్రజలను కోరారు.

## మహానాడు రెండో రోజు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మే 28)
కడపలో బుధవారం రెండో రోజు నిర్వహించిన మహానాడు వేడుకల్లో తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత టీడీపీ జాతీయ కార్యదర్శి, మంత్రి నారా లోకేష్, మంత్రులు, ఇతర ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులతో కలిసి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## తెలుగు వారి ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన ఎన్టీఆర్

### జిజిహెచ్ ఇంఛార్జి సూపరింటిండెంట్ డాక్టర్ ఏడుకొండల రావు






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 28)
తెలుగు వారి ఖ్యాతిని విశ్వ వ్యాప్తం చేసిన ఘనత మొదటిగా మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావుకి మాత్రమే దక్కుతుంది అని, కళ, రాజకీయ రంగంలో తనదైన ముద్ర వేశారని జిజిహెచ్ ఇంఛార్జి సూపరింటిండెంట్ డాక్టర్ ఏడుకొండల రావు అన్నారు. ఎన్టీఆర్ జయంతి వేడుకలు పురస్కరించుకుని జి జి హెచ్ , వైద్య కళాశాలలలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భగా కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి వెంకటేశ్వర్లు అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు జాతి ఎక్కడ వున్న మరచిపోని మహా మనిషి ఎన్టీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ కిరణ్ కుమార్ , సీఎస్ఆర్ఎంవో డాక్టర్ మాధవి లత, నర్సింగ్ సూపరింటిండెంట్ ధన లక్ష్మి, ధనుంజయ్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సిఎం చంద్రబాబునాయుడుకి హృదయపూర్వక శుభాకాంక్షలు

### గొట్టం శ్రీనివాసరెడ్డి



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, మే 28)
1995 నుంచి 30 ఏళ్లుగా పార్టీ అధ్యక్షుడిగా తెలుగుదేశం పార్టీని దేశంలోనే అగ్రగామి రాజకీయ శక్తిగా తీర్చిదిద్దిన చంద్రబాబు నాయకత్వం అనితరసాధ్యమని పెద్దారవీడు మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు గొట్టం శ్రీనివాసరెడ్డి కొనియాడారు. చంద్రబాబు నాయకత్వం, విజనరీ ఆలోచనలు, రాష్ట్రాభివృద్ధికి చేస్తున్న కృషి యావత్ తెలుగు జాతికి స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన నాయకత్వంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు ఐక్యంగా పనిచేస్తూ రాష్ట్ర ప్రజలకు మరిన్ని సంక్షేమ, అభివృద్ధి పథకాలను అందించేందుకు పునరంకితం అవుతామన్నారు.

# సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి




### యంఎల్ నారాయణ

యేరువారిపల్లెలో ఘనంగా సిపిఐ కనిగిరి మండల మహాసభ.

పేదల పక్షపాతి సిపిఐ

వెలిగొండ ప్రాజెక్టు పూర్తికి సిపిఐ పోరాటం

దర్శిలో జరగబోయే జిల్లా మహాసభలు

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మే 28)
సిపిఐ ఎనిమిదవ మండల మహాసభను యేరువారిపల్లి లోని గుజ్జుల ఎల్లమందరెడ్డి భవన్ నందు బుధవారం నిర్వహించారు. డి.హెచ్.పి.యస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్, ఖాదర్ మస్తాన్, జయంపు అంకమ్మలు అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. మహాసభల ప్రారంభ సూచికగా యేరువారిపల్లి సిపిఐ సీనియర్ నాయకులు వై ప్రభాకర్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి యంఎల్ నారాయణ మాట్లాడుతూ ఆగస్టులో జిల్లాలో జరగబోయే సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. కమ్యూనిస్ట్ పార్టీ ఉద్భవించి వంద సంవత్సరాలు కావస్తుందని, సిపిఐ పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని మన జిల్లాలో రాష్ట్ర మహాసభలను నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. 1970 లో ప్రకాశం జిల్లా ఏర్పడిందని జిల్లా ఏర్పడిన 55 సంవత్సరాల తరువాత మొట్టమొదటిసారి సిపిఐ రాష్ట్ర మహాసభలను మన జిల్లాలో నిర్వహిస్తున్నామన్నారు. గుజ్జుల యల్లమందరెడ్డి, గురుస్వామి రెడ్డి, కాకుమాను వెంకటేశ్వర్లు, దరిశి చెంచయ్య, పూల సుబ్బయ్య ఇలా ఎందరో మన జిల్లా నుండి కమ్యూనిస్టు పార్టీకి ప్రాతినిధ్యం వహించారని ఆయన అన్నారు. కమ్యూనిస్టు పార్టీ అంటే కార్మిక కర్షక బడుగు బలహీన వర్గాలు ఏర్పరచుకున్న పార్టీ అని ఈ పార్టీ ప్రజల కొరకు ప్రజలకు అండగా నిలవడం కొరకు ఉద్భవించిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని ఆయన అన్నారు. వెనుకబడిన ప్రాంతమైన ప్రకాశం జిల్లా వాసుల చిరకాల వాంఛ వెలుగొండ ప్రాజెక్ట్ సాధన కోసం ఆనాడు కమ్యూనిస్టు పార్టీ ఎన్నో పోరాటాలు చేసిందని ఆయన తెలిపారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు వెలుగొండ ప్రాజెక్ట్ ని పూర్తి చేస్తాం ప్రకాశం జిల్లా వాసుల త్రాగు సాగునీటి సమస్యలను తీరుస్తామని హామీలు ఇచ్చి గెలిచిన తర్వాత ఆ హామీలను గాలికి వదిలేసారు అన్నారు. రాష్ట్ర మహాసభలలో కనిగిరి నిమ్స్ అలాగే వెలుగొండ ప్రాజెక్ట్ దొనకొండ పారిశ్రామిక క్యారిడర్ వంటి పలు అభివృద్ధి కార్యక్రమాల సాధనకు తీసుకోవలసిన నిర్ణయాలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. జూన్ నెలలో దరిశిలో నిర్వహించబోయే జిల్లా మహాసభలను అలాగే ఆగస్టులో ఒంగోలులో నిర్వహించబోయే రాష్ట్ర మహాసభలను ప్రతి ఒక్కరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన





ఈ సందర్భంగా తెలియజేశారు.
అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై రవీంద్రబాబు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు అణగారిన ప్రజలకు అండగా కమ్యూనిస్టు పార్టీ పనిచేస్తుందన్నారు. కొందరు రాజకీయ నాయకులు వాళ్ల స్వార్థ ప్రయోజనాల కోసం మతాల మధ్య కులాల మధ్య చిచ్చు పెట్టి వారిని ఒక ఓట్ బ్యాంకు గా వినియోగించుకుని అధికారం చేపట్టారన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత బడుగు బలహీన వర్గాలను అనిచివేసే ప్రయత్నాలు నేడు ప్రభుత్వాలు చేస్తున్నాయన్నారు. ఒంగోలు వేదికగా జరగనున్న సిపిఐ రాష్ట్ర మహాసభలను ప్రతి ఒక్కరూ జయప్రదం చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ యాసిన్ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. మొట్టమొదట 1917లో రష్యాలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడిందని 1925లో ఐదుగురు సభ్యులతో భారత కమ్యూనిస్టు పార్టీ ప్రారంభమై నేటికి 100 సంవత్సరాల పూర్తవుతుందన్నారు. ఈ వంద సంవత్సరాల కాలంలో కమ్యూనిస్టులు అనేక ఉద్యమాలలో పేదల పక్షాన బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడి వారి తరఫున పోరాటాలు చేసిందన్నారు. కనిగిరి ప్రాంతానికి చెందిన దరిశి చెంచయ్య గద్దర్ పార్టీని స్థాపించి కార్మిక కర్షక బడుగు బలహీన వర్గాలకొరకు ఆయన పోరాటాలు సాగించారని ఆయన తెలిపారు. మన ప్రాంతం ఎందరో కమ్యూనిస్టు అమరవీరులకు నిలయంగా మారిందని ఆయన తెలిపారు. అలాంటి మన జిల్లాలో మొట్టమొదటిసారి సిపిఐ రాష్ట్ర మహాసభలను నిర్వహించడం జరుగుతుందని ఈ మహాసభలకు ప్రతి ఒక్కరూ జయప్రదం చేయాలన్నారు. అనంతరం పార్టీ సీనియర్ నాయకులు



బృంగి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ కంచు కోటగా ఆనాడు మన కనిగిరి ప్రాంతం నిలిచిందన్నారు. గుజ్జుల యల్లమందరెడ్డి యేరువబ్రహ్మానంద రెడ్డి ఇలా ఎందరో కమ్యూనిస్టు జెండాను పట్టి పేదల పక్షాన బడుగు బలహీన వర్గాలకు అండగా పోరాటాలు చేయడం జరిగిందన్నారు. నేడు యువత వారిని స్ఫూర్తిగా తీసుకొని కమ్యూనిస్ట్ పార్టీని ముందుకు నడపాలని ఆయన సూచించారు. అనంతరం 30 మందితో నూతన మండల సమితిని ఎన్నుకోవడం జరిగింది. సిపిఐ మండల కార్యదర్శిగా జిపి రామారావు, సహాయ కార్యదర్శిగా గులాం ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిపి రామారావు మాట్లాడుతూ సిపిఐ పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని శతజయంతి ఉత్సవాలను మొట్టమొదటిసారి మన జిల్లాలో జరుపుకోవడం ఆనందించదగ్గ విషయం అన్నారు. జూన్ లో దరిశి లో నిర్వహించే జిల్లా మహాసభలన అలాగే ఆగస్టులో ఒంగోలు నిర్వహించే రాష్ట్ర మహాసభలకు జన సమీకరణ నిర్వహించి ఈ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గుజ్జుల బాల్రెడ్డి, సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు బృంగి సుబ్రహ్మణ్యం, డిహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్, పామూరు మండల కార్యదర్శి పోతల ప్రభాకర్, గులాం, ఎఐటియుసి నాయకులు కాసిం పీరా, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పుట్టా సుబ్బారావు, జిల్లా నాయకులు మాచపల్లి పూర్ణచంద్ర రాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ పవన్ కళ్యాణ్, పట్టణ కన్వీనర్ ఇఫ్రాజ్, గణేష్ మండలంలోని సిపిఐ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోనున్న కడప మహానాడు

### రెండో రోజు మహానాడులో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మే 28)
తెలుగుదేశం పార్టీ కడపలో తొలిసారి అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోన్న మహానాడు కార్యక్రమం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోనుందని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. పార్టీ సిద్ధాంతాలు, గతేడాది కూటమి ప్రభుత్వ విజయాలు, భవిష్యత్తు కార్యాచరణపై జరుగుతున్న చర్చలు రాజకీయ పార్టీలన్నింటికీ దిక్సూచీగా ఉండబోతున్నాయని అభిప్రాయపడ్డారు. మహానాడు రెండో రోజు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలసి ఆయన పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే, జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావుతో కలసి వేదికపై సీఎం చంద్రబాబు పక్కనే ఆశీనులయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడిన చీఫ్ విప్ జీవీ ఎన్టీఆర్ జయంతి రోజున తనకు ఇలాంటి అవకాశం రావడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి లక్షలాదిమంది కార్యకర్తలు, నాయకులు,




అభిమానుల రాకతో మహానాడు కార్యక్రమం పసుపు పండుగను తలపిస్తోందన్నారు. మంత్రి లోకేష్ ప్రతిపాదించిన ఆరు శాసనాలకు ఆమోదం తెలపడం ద్వారా రానున్న రోజుల్లో పార్టీ బలోపేతం, సుదీర్ఘకాలం అధికారంలోకి ఉండేందుకు గట్టి బాటలు పడ్డాయని అనిపిస్తోందన్నారు. సాగునీటి ప్రాజెక్టులు, పెట్టుబడుల ఆకర్షణ, సామాజిక న్యాయం, మహిళా సాధికారత వంటి అంశాలపై కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలే తెలుగుదేశం పార్టీ చిత్తశుద్ధికి నిదర్శమన్నారు. దీనికి ముందుగా మహానాడు ప్రాంగణంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. యుగపురుషుడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, తెలుగు వారి ఆరాధ్య దైవం, సంక్షేమానికి కొత్త బాట చూపిన సంఘ సంస్కర్త, అన్న నందమూరి తారక రామారావు అని జీవీ ఆంజనేయులు కొనియాడారు.

## తెనాలి ఘటనను నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 28)
తెనాలిలో దళిత యువకులపై బహిరంగంగా జనసేన మంత్రి నాదెండ్ల మనోహర్ జరిపించిన పోలీస్ కిరాతకంపై గురువారం కలెక్టరేట్ వద్ద దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన జరుగుతుందని దళిత హక్కుల పరిరక్షణ సమితి నీలం నాగేందర్రావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం షాపుల ద్వారా అందిన మద్యాన్ని రోడ్లపై సేవించే వారిని అరెస్టు చేసి వైన్లు వేయిస్తున్న పోలీసు వారు నడిరోడ్డుపై దళిత యువకులపై లాఠీలతో కొట్టడం చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవటమే అన్నారు. ఇటీవల బీజేపీ నేత నడిరోడ్డుపై మరొక మహిళతో ఇష్టపడి శృంగారం చేస్తే పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపించారు అన్నారు. పోలీసులకు పౌరులను కొట్టే హక్కు లేదని చట్టాలు స్పష్టంగా చెప్తున్నా న్యాయస్థానాలు ఎన్నిసార్లు మందలించిన పోలీసులు పెడచవిన పెడుతున్నారన్నారు. ఇటీవలనే దళితులని పోలీస్ స్టేషన్లో కొట్టిన ఘటనలో రేనంగి ఎస్సై జగన్మోహన్రావుకు ఎస్సీ, ఎస్టీ కోర్టు రెండు సంవత్సరాలు జైలు శిక్ష విధించిందన్నారు. పౌరులు నేరాలు చేస్తే కేసులు పెట్టి కోర్టుల్లో ప్రవేశపెట్టాలే కానీ శిక్షలు వేసే అధికారం పోలీసులకు లేదు అన్నారు. చట్టాలను అమలు చేయాల్సిన పోలీసులు ఆటవికంగా దళితులపై లాటీలతో దాడి చేయడం దళితులు జీవించే హక్కును కాల రాయడమే అన్నారు. గత ప్రభుత్వం లో విశాఖపట్నంలో డాక్టర్ సుధాకరును నడి రోడ్డుపై కట్టేసి కొట్టారని అలాగే చీరాలలో ఎలిచెరల కిరణన్న అనే దళిత యువకుడిని నడిరోడ్డుపై కొట్టి చంపి గత ప్రభుత్వ పతనానికి కొంతమేర కారకులయింది పోలీసులే అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మార్గదర్శి పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ ఇలాకాలో దళిత యువకులపై అమానుష పోలీస్ హింసను వ్యతిరేకిస్తూ గురువారం జరగనున్న నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి నీలం నాగేంద్రరావు దళిత సంఘాలు అంబేద్కర్, మాల మహానాడు ఎమ్మార్పీఎస్ సంఘాలు విజ్ఞప్తి చేశారు.



## మండలంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు







(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మే 28)
మండలంలోని అన్ని గ్రామాలలో బుధవారం ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపకుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తెలుగువారు అన్నగారు అని అభిమానంతో పిలుచుకొనే ఎన్.టి. రామారావు, తెలుగు, తమిళం, హిందీ, గుజరాతీ భాషలలో కలిపి దాదాపు 303 చిత్రాలలో నటించాడు. పలు చిత్రాలను నిర్మించి, మరెన్నో చిత్రాలకు దర్శకత్వం కూడా వహించాడు. అనేక పౌరాణిక, జానపద, సాంఘిక చిత్రాలలో వైవిధ్యభరితమైన పాత్రలెన్నో పోషించి మెప్పించాడు. రాముడు, కృష్ణుడు వంటి పౌరాణిక పాత్రలతో తెలుగు వారి హృదయాలలో శాశ్వతంగా, ఆరాధ్య దైవంగా నిలిచిపోయాడని, రామారావు 1982 మార్చి 29న తెలుగుదేశం పేరుతో ఒక రాజకీయ పార్టీని స్థాపించి కేవలం 9 నెలల్లోనే ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యానికి తెరదించుతూ అధికారాన్ని కైవసం చేసుకున్నాడు. అనంతరం మూడు దఫాలు, 7 సంవత్సరాల పాటు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసి, అప్పటి వరకు అత్యధిక కాలం పనిచేసిన ముఖ్యమంత్రిగా నిలిచాడని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండలములోని టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్ల ఏర్పాటును అడ్డుకున్న భగత్ సింగ్ కాలనీ వాసులు

### గృహాలకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు అత్యంత భారం

### స్మార్ట్ మీటర్లు ఏర్పాటును అడ్డగించండి సిపిఎం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 28)

గృహాలకు స్మార్ట్ మీటర్లు బిగించే ప్రక్రియను ఒంగోలు నగరంలోని భగత్ సింగ్ కాలనివాసులు అడ్డగించారు. బుధవారం ఉదయం ఆదాని కంపెనీ కి చెందిన ప్రతినిధి విద్యుత్ సిబ్బందితో కలసి భగత్ సింగ్ కాలనీ కి చెందిన మూడు గృహాలకు తొలుత స్మార్ట్ మీటర్లు బిగించేందుకు ఉపక్రమించారు. తమ నివాసాలకు ఉన్న మీటర్లు పని చేస్తున్నాయని, ఈ ఏడాది మార్చి నెలలో రూ 12 వేలు వెచ్చించి మీటర్లు ఏర్పాటు చేసుకకున్నామని కాలనీ కి చెందిన గుంజి శ్రీను వారిని ప్రశ్నించారు. మీటర్లుకు డబ్బు చెల్లించవలసిన అవసరం లేదని, ఉచితంగా ఏర్పాటు చేస్తున్నట్లు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. మీటర్ బాగానే పనిచేస్తుంది ఇంత అర్జెంట్‌గా మీటర్లు మార్చవలసిన అవసరం ఏముందని ఆయన ప్రశ్నించారు. కొత్తగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న మీటర్లు ఇవి అందరికీ బిగిస్తున్నాం మీకూ బిగిస్తామని ఒప్పించే ప్రయత్నం చేశారు. శ్రీను నిరాకరించడం తో పొరుగునే కె వంశీధర్ ఇంటికి మీటర్ ఏర్పాటు చేసేప్రయత్నం చేసారు. తాను మీటర్ మార్చమని డిపార్టుమాంట్ ను కోరలేదు, అమౌంట్ కూడా కట్టలేదు, కొత్త మీటర్ ఎలా బిగిస్తారని ప్రశ్నించారు. మీటర్లుకు డబ్బు ఇవ్వ నవసరం లేదని ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు సిబ్బంది ఒప్పించే ప్రయత్నం చేసారు. పొరుగున సి హెచ్ డేవిడ్ ఇంట్లో ను ప్రయత్నం చేయగా వారు నిరికరించారు. స్థానికులను ఒప్పించే ప్రయత్నం చేసినప్పటికి వారు అంగీకరించక పోవడం, సమాచారం తెలిసిన వెంటనే సిపిఎమ్ నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు, తంబి శ్రీనివాసులు తదితరులు అక్కడకు చేరుకొని సిబ్బందిని స్మార్ట్ మీటర్లు ఎవరు బిగించమన్నారు. కాంట్రాక్టర్ ఎవరు అని ప్రశ్నించడంతో వారు అక్కడ నుంచి ఉడాయించారు.

**స్మార్ట్ మీటర్లు ఏర్పాటును ప్రతిఘటించండి : సిపిఎం**

వినియోగదారులకు పెను భారమైన స్మార్ట్ మీటర్లు ఏర్పాటును ప్రతిఘటించాలని సిపిఎం నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు భగత్ సింగ్ కాలనీ వాసులకు సూచించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడుస్మార్ట్ పీటర్ల ప్రక్రియను వ్యతిరేకించిన తెలుగుదేశం, అధికారం చేపట్టిన అనంతరం స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేసిందన్నారు. ఈ పాటికే దుకాణాలకు, వాణిజ్ సముదాయాలకు స్మార్ట్ మీటర్లు బిగించారని ఆయన పేర్కొన్నారు. స్మార్ట్ మీటర్లు ఏర్పాటు వల్ల వినియోగదారులు అనేక ఇబ్బందులకు గురవుతారని ఆయన వివరించారు. సర్చార్జీల పేరుతో ఈ పాటికే భారమైన విద్యుత్ చార్జీలు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు తర్వాత రెడ్డింపయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ముందుగానే విద్యుత్ కోసం రీఛార్జి చేసుకోవాలని మీటర్ల తయారు ఖర్చు సైతం వినియోగదారుడు నెలవారి చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. టైమ్ ఆఫ్ చార్జీల పేరుతో పగటిపూట రెట్టింపు చార్జీలు వసూలు చేసే ప్రమాదం ఉందన్నారు. కంపెనీ ప్రతినిధులు, విద్యుత్ సిబ్బంది ప్రజలను నమ్మించే ప్రయత్నాలు చేస్తారని, వారి మాయ మాటలు నమ్మి మోస పోవద్దన్నారు. వినియోగదారుల స్మార్ట్ మీటర్లు ఏర్పాటు ప్రక్రియను అడ్డగించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి వర్గ సభ్యులు తంబి శ్రీనివాసులు, భావన్నారాయణ, స్థానికులు ఉన్నారు.

## మురుగు నీరు వెళ్లేలా చర్యలు తీసుకోవాలి





(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, మే 28)

మండలంలోని రేఖలగడ్డ పాలెం గ్రామంలో రామాలయం బజార్లో సైడ్ కాలువలో మురుగునీరు వెళ్లక పోవడంతో గ్రామస్తులు నానా అవస్థలు పడుతున్నారు. మురుగునీరు నిల్వ ఉండటంతో దోమలు వల్ల అంటు వ్యాధులు ప్రబలుతున్నాయని గ్రామస్తుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా పంచాయతీ అధికారులు స్పందించి సైడ్ కాలువలో మురుగు నీరు పోయే విధంగా చర్యలు తీసుకోవాలని రేగలగడ్డ పాలెం గ్రామస్తులు కోరుతున్నారు.

## తహసీల్దార్ ఆఫీసులో ఎన్టీఆర్‌కు నివాళి




(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, మే 28)

మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా కొండపి తహసీల్దార్ ఆఫీస్‌లో స్వర్గీయ ఎన్టీ రామారావు చిత్రపటానికి తహశీల్దార్ మురళి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగాభ్యాసం అత్యుత్తమ మార్గం

### జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్

### యోగా విశిష్టతను తెలియజేసేలా అవగాహన కార్యక్రమాలు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 28)

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఒంగోలు పోలీస్ కల్యాణ మండపంలో బుధవారం యోగా సాధన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మే 21 నుండి జూన్ 21 వరకు నిర్వహిస్తున్న యోగాంధ్ర -2025 వేడుకలలో భాగంగా ఏర్పాటు చేసిన యోగ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని యోగా గురువు సూచనలను అనుసరిస్తూ వివిధ యోగాసనాలను సాధన చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది రోజూ విధి నిర్వహణలో ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని, అలాంటి ఒత్తిడిని తగ్గించడానికి యోగా అత్యంత సమర్ధవంతమైన మార్గమన్నారు. యోగా అంటే కేవలం ఆసనాలే కాదని, శరీరం, మనసు మధ్య సమతుల్యం ఏర్పరిచే గొప్ప విన్యాసాలని, మన జీవితంలో ఎదురయ్యే సవాళ్ళను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంచుతుందని, ఏకాగ్రతన పెంచుటలో సాధనమన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో మెరుగైన ఆయురారోగ్యాలు యోగా ఒక దినచర్యగా మారాలని సూచించారు. సమతుల ఆహారం, యోగాసనాల ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చున్నారు. ప్రస్తుత పరిస్థితులలో యోగా అత్యంత ప్రాధాన్యత సంచరించుకుందని, ప్రపంచ వ్యాప్తంగా యోగాను గుర్తించి ఆచరిస్తున్నారన్నారు. కావున యోగాని ప్రతి ఒక్కరూ తమ జీవితంలో భాగం చేసుకోవాలని, దీనిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సూచించారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు నెల రోజులపాటు నిర్వహించనున్న ఈ "యోగాంధ్ర" కార్యక్రమంలో భాగంగా యోగా యొక్క ప్రాముఖ్యతను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడానికి జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు శాఖ శాఖ కృషి చేస్తుందని తెలిపారు. జిల్లా ప్రజలు, యువత ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఒంగోలు తాలూకా సిఐ విజయకృష్ణ, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు టు టౌన్ సీఐ శ్రీనివాసరావు, టౌన్ ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఋతుక్రమం ఆరోగ్యం, పరిశుభ్రత దినోత్సవంపై అవగాహన

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 28)

జిల్లా ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ నందు ఋతుక్రమం ఆరోగ్యం, పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ నర్సింగ్ కలశాల విద్యార్థులకు బుధవారం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులను ఉద్దేశించి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి మాట్లాడుతూ ఋతుక్రమంలో మహిళలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి, అపోహలు గురించి తెలిపారు. పీరియడ్స్ సాధారణ శరీర ప్రక్రియ. ఆడవారికి సాధరణంగా 10-14 సం.లో మొదలై 45-49 సం.లో ఆగిపోతుంది. మన ఇంట్లో అమ్మ, అక్క, చెల్లి నెలసరి సమయంలో శారీరకంగానూ, మానసికంగానూ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఈ సమయంలో వారు నచ్చిన పని చేయవచ్చు. వారిని దగ్గర తీసుకొని మానసిక దృఢత్వాన్ని పెంపొందించాలన్నారు. స్కూల్, కాలేజీ వెళ్లేలా , అక్కడ ప్రభుత్వం వారు సరఫరా చేసిన అందుబాటులో వుండే శానిటరీ నాప్కిన్స్ , ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు తీసుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు. పీరియడ్స్ అనునది రోగం, అపోహలు పీరియడ్స్‌లో అపరిశుభ్రమైన రక్తం వస్తుంది. ఈ సమయంలో ఆడవారిని తాకరాదు పీరియడ్స్‌లో ఆడవారు వంట చేయరాదు, ఈ సమయంలో స్కూల్‌కి వెళ్ళకూడదు అన్న అపోహలను విడనాడాలని సూచించారు. చిన్న పిల్లల వైద్య విభాగాధిపతి డాక్టర్ ఎ. తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ప్రతిరోజు సమతుల ఆహారం ముఖ్యంగా ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులచే ఋతుక్రమం ఆరోగ్యం, పరిశుభ్రత దినోత్యవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు సర్వజన ఆసుపత్రిలో నిర్వహిస్తున్న రక్తనిధి , రక్త సేకరణ కేంద్రాలను, ప్రత్యేక నవజాత శిశువుల వార్డులను పిల్లల వైద్య విభాగాధిపతి డాక్టర్ ఎ.తిరుపతి రెడ్డితో కలిసి పరిశీలించి తగిన సూచనలు, సలహాలు అందించారు.









# జివిఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మే 28)

మండల కేంద్రమైన ఉలవపాడు జి.వి.ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు బుధవారం మాజీ ముఖ్యమంత్రి, నట సార్వభౌమ నందమూరి తారక రామారావు జన్మదిన వేడుకలు ప్రిన్సిపాల్ డాక్టర్ జి లక్ష్మీ సుధారాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా తెలుగు అధ్యాపకుడ వై. సుధాకర బాబు మాట్లాడుతూ రామారావు గారి వ్యక్తిగత జీవిత వివరాలు, నటనా వైభవాన్ని వివరించి ఇటువంటి మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఉన్నత స్థానాలు అధిరోహించాలని కోరారు. ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ రామారావు గారి రాజకీయ జీవితం గురించి వివరించారు. తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక అన్న నందమూరి తారక రామారావు గారని, తెలుగుజాతి ఔన్నత్యాన్ని దశదిశలా వ్యాపింప చేశారని, ఆడపడుచులకు, బడుగు బలహీన వర్గాలకు అండగా వారు ప్రవేశ పెట్టిన కార్యక్రమాలు సదా ఆచరణీయమైనవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.







## పెట్లూరు శివాలయంలో చోరీ







(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, మే 28)

మండలంలోని పెట్లూరు గ్రామ శివాలయంలో మంగళవారం రాత్రి దొంగల పడి స్వామి వారి నాగాభరణము పార్వతి అమ్మవారి తాళిబొట్లు, వెండి చెంబు, పళ్ళెము, ఆరున్నర కేజీ వెండి, 100 గ్రాములు బంగారం దోచుకెళ్లారు దొంగలు. ఉదయం 6:30గంటలకు ప్రధాన అర్చకుడు విజయ్ కుమార్ శర్మ కుడి ప్రధాన ద్వారం తీయగా గుడి లోపల గేట్లు పగిలి ఉండటం గమనించి స్థానికులకు సమాచారం ఇవ్వగా గ్రామస్తులందరూ వచ్చి చూడగా లోపల ఇనప గేట్లు తాళాల పగలగొట్టి వస్తువులు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. శివాలయ ఆలయ కమిటీ చైర్మన్ కందిమల్ల నారాయణ వైస్ చైర్మన్ చిన్నపరెడ్డి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. సంఘటన స్థలానికి క్లూస్ టీమ్, డాగ్స్ స్క్వాడ్ తనిఖీలు చేసి అనుమానిత ప్రాంతాలను పరిశీలించారు. ఈ కేసును త్వరలోనే చేదిస్తామని కొండపి సిఐ సోమశేఖర్ తెలిపారు.

## కడప మహానాడులో పొదిలి మండల, పట్టణ టీడీపీ నేతలు












(షణ్ముఖ వెలుగు, పొదిలి, మే 28)

కడపలో ఈ నెల 27వ తేదీ నుంచి జరుగుతున్న మహానాడు లో రెండు రోజు బుధవారం పొదిలి మండల, పట్టణం నుంచి పెద్ద ఎత్తున మహానాడు కార్యక్రమానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా తొలుత మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డితో కలిసి కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, పొదిలి ఏఎంసి ఛైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా, మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లిఖార్జునరావు, పొదిలి మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, కాటూరి హనుమంతరావు, మాజీ వైస్ సర్పంచ్ షేక్ జిలాని, షేక్ ఆర్ షబ్బీర్, యాసీన్, మాజీ ఎంపిటిసి సభ్యులు గాలిముట్టి నరసింహారావు, బూత్ కన్వీనర్ ముని శ్రీనివాసులు, ఉప్పలపాడు సొసైటీ అధ్యక్షులు ఉలవ గోపి, కాంట్రాక్టర్ తానికొండ వెంకట్రావు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని కలిసిన 104 రీజినల్ మేనేజర్ మహమ్మద్ కలీం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 28)

ప్రకాశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి టి వెంకటేశ్వర్లు ను 104 నిర్వహణ సంస్థ భవ్య హెల్త్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ రీజనల్ మేనేజర్ షేక్ మహమ్మద్ కలీం బుధవారం మర్యాదపూర్వకంగా ఒంగోలులోని ఆయన కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ 104లో వైద్య సేవల గురించి భవ్య ప్రతినిధులతో చర్చించారు. గ్రామాల్లో ప్రజానీకానికి మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. జిల్లా మేనేజర్ షేక్ జిలాని, ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్స్ డి కోటేశ్వరరావు, బి శ్రీకాంత్, ఆర్ సుబ్రహ్మణ్యం, షేక్ అక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ సక్రమంగా పంపిణీ చేయాలి





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, మే 28)

ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్1నుంచి రేషన్ డీలర్లు తమ దుకాణాల వద్ద కార్డుదారులకు సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలని మండల తహసీల్దార్ కె.చిరంజివి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల పరిధిలోని రేషన్ డీలర్లతో బుధవారం ఆయన సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం వచ్చే నెల ఒకటి నుంచి రేషన్ సరుకులు అందించే ఎండీయూ వాహనాలను రద్దు చేసిన నేపథ్యంలో రేషన్ డీలర్ల తమ చౌక దుకాణాల వద్దనే కార్డుదారులకు సరుకులు అందించాలని సూచించారు. ప్రతి నెల ఒకటో తేదీ నుంచి 15వ తేదీవరకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సాయంత్రం 4 నుంచి రాత్రి 8 గంటల వరకు అందించాలని సూచించారు. పాత పద్ధతిలో సకాలంలో డీడీలు చెలించి రేషన్ సరుకులు దుకాణాలకు చేర్చు కోవాలి అన్నారు. పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలకు సంబంధించిన రేషన్ సరుకులు నేరుగా ఎంఎల్ఎస్ పాయింట్ల ద్వారా చేరుతాయని చెప్పారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ప్రతి రేషన్ దుకాణం వద్ద స్టాక్ బోర్డ్ ధరల పట్టిక వివరాల పట్టిక ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆధికారులు డీటీ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు, దివ్యాంగులకు ఇంటి వద్దకే సరుకులు పంపిణీ చేయాలి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 28)

ఒంగోలు రెవెన్యూ డివిజన్‌లోని అన్ని మండలంలోని చౌకధరల దుకాణాల యొక్క డీలర్లతో రెవెన్యూ డివిజనల్ అధికారి, ఒంగోలు తేదీ ఈ నెల 28వ తేదీన సాయంత్రం 5.00 గంటలకు కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలు నందు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎండీయు వాహనాలు రద్దయిన దృష్ట్యా, డీలర్లకు రేషన్ షాపుల నిర్వహణ, నిత్యావసర సరుకుల పంపిణీపై అవగాహన కల్పించారు. జూన్-1 నుంచి పండుగ వాతావరణం కల్పించి, కార్డుదారులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని తెలిపారు. 65 సం.లు దాటిన వృద్ధులకు, దివ్యాంగులకు డీలర్లు వారి ఇంటి వద్దకే సరుకులు పంపిణీ చేయాలన్నారు. ప్రతి నెలా 1నుంచి15వ తేదీ వరకు రేషన్ షాపు వద్దనే కార్డుదారులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలన్నారు. ఉదయం 8 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 నుండి 8 గంటల వరకు పంపిణీ చేయాలన్నారు. ఎలక్ట్రానిక్ వేయింగ్ మిషన్‌ను లీగల్ మెట్రాలజీ వారిచే తనిఖీ చేయించుకొని ధ్రువీకరణ పత్రాలు పొందాలని తెలిపారు.

# ఘనంగా నందమూరి తారక రామారావు 102వ జయంతి కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, మే 28)



యుగపురుషుడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, తెలుగు వారి ఆరాధ్య దైవం, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు, సంక్షేమానికి కొత్త బాట చూపిన సంఘ సంస్కర్త, 'అన్న' నందమూరి తారక రామారావు 102వ జయంతి పురస్కరించుకొని మాచర్ల పట్టణంలో మాచర్ల మున్సిపల్ చైర్ పర్సన్ మదర్ సాహెబ్, మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాగంటి మాట్లాడుతూ పేద ప్రజలకు కూడు, గూడు, గుడ్డ అనే మూడు అవసరాలను తీర్చడమే తన జీవితాశయంగా భావించిన ధీరోదాత్తుడు అన్న ఎన్టీఆర్. 'సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు' అనే నినాదంతో ప్రజాస్వామ్యానికి కొత్త అర్థం చెప్పిన దార్శనికుడు అన్న నందమూరి తారక రామారావు అన్నగా ఆడబిడ్డలకు ఆస్తి హక్కు ఇచ్చినా, మండల వ్యవస్థతో పాలనారంగాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లినా, పక్కా ఇళ్ల నిర్మాణంతో పేదలకు అండగా నిలిచినా, కిలో రెండు రూపాయలకే బియ్యాన్ని అందించి పేదల ఆకలి తీర్చినా ఏది చేసినా ఆయన మనసులో ఉన్నది ఒక్కటే "నా తెలుగు జాతి సగౌరవంగా తలెత్తుకు నిలబడాలి" అనే సంకల్పమే. చరిత్రలో స్థానం సంపాదించుకోవడం కాదు, చరిత్రనే సృష్టించిన చిరస్మరణీయుడు అన్న నందమూరి తారక రామారావు అని వెల్లడించారు. ఈ నాటికీ తెలుగుదేశం ఉజ్వలంగా ప్రకాశిస్తుందంటే అది ఆయన ఆశీర్వాదబలమే. ఆ మహనీయుడి సంకల్పాన్ని నెరవేర్చేందుకు అహర్నిశలూ కష్టపడుతూనే ఉన్నాం సమసమాజాన్ని సాధించే దిశగా సాగుతున్నాం. అనితరసాధ్యమైన ఎన్నో పనులు చేసిన అన్న నందమూరి తారక రామారావు వారి ఆశయాలకు అనుకూలంగా మన ప్రియతమ నేత నారా చంద్రబాబునాయుడు కొనసాగించటం మన తెలుగు జాతికి ఎంతో గర్వకారణమని వెల్లడించారు. దొరలు (పటేల్ పట్వారి వ్యవస్థ) చేతుల్లో నలుగుతున్న వెనుకబడిన వర్గాలకు స్వేచ్ఛ వాయువు లభించింది అంటే అది కేవలం నందమూరి తారక రామారావు వల్లనే లభించిందని మరొక్కసారి గుర్తు చేశారు.

### ఎన్టీఆర్ కి ఏ విషయంలోనూ ఎవ్వరూ సాటి రారు

తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటించిన మహానటుడు, తెలుగువారి ఆత్మగౌరవం నాయకుడు నందమూరి తారకరామారావు కి "భారతరత్న" బిరుదును ప్రకటించాలని కోరారు. పేదల కోసం రూ.2 కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టిన నేత ఎన్టీఆర్ అని, మహిళలకు తండ్రి ఆస్తిలో సమాన హక్కు కల్పించిన ఘనత ఆయనకే చెందిందని పేర్కొన్నారు. ఇళ్ల పట్టాలను మహిళల పేరుపై ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడమే కాకుండా, పక్కా ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన మహోన్నత నేతగా ప్రశంసించారు. ఎన్టీఆర్ హయాంలో యువతకు ప్రాధాన్యత, ఉద్యోగాల్లో మహిళలకు రిజర్వేషన్లు, రాజకీయాల్లో 33% రిజర్వేషన్లు కల్పించడం వంటి అంశాలను గుర్తు చేశారు. వృద్ధులకు 35 రూపాయల పెన్షన్ ప్రారంభించి, ఈరోజు కూటమి ప్రభుత్వం దానిని రూ.4,000 వరకు పెంచిందని తెలిపారు. ఇది దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతోందని పేర్కొన్నారు. అన్న నందమూరి తారక రామారావు మనవడు నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్ర మొదలుపెట్టి జనగళం, ప్రజాబలం మహిళా బలంతో రాష్ట్రమంతా మూడు వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసి తెలుగుదేశం పార్టీని ఒంటి చేత్తో అధికారంలోకి తెచ్చిన ఘనత నారా లోకేష్ బాబు కి చెల్లుతుందని అన్నారు.. మా యువ నాయకుడు నారా లోకేష్ బాబు మరియు మా కూటమి ప్రభుత్వం మీద నమ్మకంతో సంవత్సరంలోనే దాదాపుగా 5 లక్షల కోట్లు విలువచేసే పరిశ్రమలు పెట్టుబడులు పెట్టడానికి మన రాష్ట్రానికి వస్తున్నారంటే అది మా నారా లోకేష్ బాబు గొప్పతనం అని యాగంటి మల్లికార్జున రావు కొనియాడారు. సూర్య, చంద్రులు ఉన్నంతకాలం ఎన్టీఆర్ కీర్తి చిరస్థాయిగా నిలిచిపోతుంది. విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు తన అద్భుత నటన,సుపరిపాలనతో దేశ ప్రజల



దృష్టిని ఆకర్షించిన మహనీయుడు ఎన్టీఆర్ మాత్రమే అని వెల్లడించారు. ఆయన స్థాపించిన పార్టీని ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆయన తనయుడు మంత్రి నారా లోకేష్ బాబు సమర్థవంతంగా ముందుకు నడిపిస్తున్నారన్నారు. ప్రతి ఏడాది ఎన్టీఆర్ జయంతి వేళ నిర్వహిస్తున్న మహానాడు వేడుకలు ఈ ఏడాది కడపలో ఎంతో అట్టహాసంగా జరుగుతున్నాయన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం తెలుగుదేశం పార్టీ శ్రేణులు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ మద్దిగడపు వెంకట్రామిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోలూరి నరసింహారావు, బృంగ రమణ, కౌన్సిలర్ నాగుల్ మీరా, బిజెపి నాయకులు కూనిశెట్టి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్స్ దస్తగిరి, కోటిరెడ్డి, ఎం శ్రీను, సంబోజు వేణు, మాచర్ల వాసు, తిక్క కొండలు, గాజుల అంజి, కొమెరా అనంతరాములు, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ పెద్ద బద్రు, మహిళా నాయకురాలు కృష్ణవేణి, భవాని భాయ్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని నందమూరి తారక రామారావు విగ్రహానికి నివాళులర్పించారు.

# జిల్లా టీడీపీ కార్యాలయంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 28)

టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ ఆదేశాల మేరకు జిల్లా టిడిపి కార్యాలయంలో బుధవారం స్వర్గీయ నందమూరి తారకరామారావు 102 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిడిసిసి బ్యాంక్ చైర్మన్ కామేపల్లి సీతారామయ్య, టిడిపి సీనియర్ నాయకులు మండవ మురళికృష్ణ పాల్గొని ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య మాట్లాడుతూ కిలో బియ్యం 2 రూపాయలు, సగం ధరకే చేనేత వస్త్రాలు, పక్కా గృహాల నిర్మాణం, వితంతువులకు, వృద్ధులకు పెన్షన్లు, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన ఘనత ఎన్టీరామారావు గారికి చెందుతుందని వారు అన్నారు. అన్న ఎన్టీఆర్ జయంతిని రాష్ట్ర ఉత్సవంగా నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఎన్టీ రామారావు గారి స్ఫూర్తితో బడుగు బలహీన వర్గాలకు మైనార్టీలకు మహిళలకు సమ ప్రాధాన్యతను కల్పిస్తూ నారా చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందని, అటువంటి పార్టీలో పని చేయడం మా అందరికీ గర్వకారణంగా ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తిప్పరపల్లి రవితేజ, ముత్తన శ్రీనివాసరావు, పప్పు శ్రీనివాసరావు, పాలపర్తి లక్ష్మీనారాయణ, బెజవాడ మురళీకృష్ణ, కే కుసుమకుమారి, కొక్కిలిగడ్డ లక్ష్మి, బోడపాటి వెంకట్, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ఎన్టీఆర్ కారణజన్ముడు మాజీ సర్పంచ్ పల్లపోతు ప్రసాద్




(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మే 28)

అన్న అనే పదానికి నిలువెత్తు రూపం స్వర్గీయ నందమూరి తారక రామారావు అని మాజీ సర్పంచ్ పల్లపోతు ప్రసాద్ అన్నారు. ఎన్టీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడుకు బుధవారం మండల కేంద్రమైన పొన్నలూరు నుండి తెలుగు తమ్ముళ్లు కడపకు బయలుదేరారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అని భావించి తెలుగు ప్రజలను ఢిల్లీ పెద్దలు అవమాన పరిచిన సందర్భాలలో నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించి తెలుగు ప్రజల మనోభావాలకు పెద్దపీట వేయటం, అలానే ప్రజా సంక్షేమానికి సరికొత్త అర్థం చెప్పిన తీరు తెలుగుదేశం పార్టీ ప్రజల గుండెల్లో ఉత్తరంగా నిలిచిందన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకొస్తూ ప్రపంచవ్యాప్తంగా తెలుగువారి సత్తా చాటడంలో ముందు ఉండటం తెలుగు ప్రజల అదృష్టం అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలుపరుస్తూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలకు కట్టుబడి ఉందని తెలుస్తుందన్నారు. మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మరియు ఏపీ మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య ఆధ్వర్యంలో నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. యువతకు మహిళలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి చేయడం మంచి పరిణామం అన్నారు. ఈ సందర్భంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట గడ్డం మురళి, మండవ కృష్ణారావు, పల్లపోతు మాధవ, పల్లపోతు వెంకట్రావు, నరాల గంగయ్య, కాటేపల్లి గణేష్, మోతుకూరి మనోజ్ కుమార్, కొండపి నియోజకవర్గం టిడిపి మీడియా కోఆర్డినేటర్ నేలపాటి బ్రహ్మయ్య చౌదరి ఉన్నారు.

# ఉలిచి గ్రామంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 28)

మండలంలోని ఉలిచి గ్రామంలో బుధవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారకరామారావు 102వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ కమ్మవారి సేవా సమాఖ్య ట్రస్ట్ చైర్మన్ మండవ మురళీకృష్ణ పాల్గొన్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి, కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా తెలుగుదేశం మాజీ అధ్యక్షుడు చుంచు శేషయ్య, ఉలిచి గ్రామ టీడీపీ అధ్యక్షుడు చుంచు సింగయ్య, యర్రంనేని నరసింహారావు, యర్రంనేని వెంకట శేషయ్య, యర్రా అంజయ్య, మండవ సత్యనారాయణ, చుంచు రామాంజనేయులు, చుంచు లక్ష్మీనారాయణ, మన్న హరిబాబు కావూరి అశోక్, చోడవరపు శ్రీను, బోయిడీ బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు








(షణ్ముఖ వెలుగు, పొదిలి, మే 28)

స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకొని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సూచనల మేరకు స్థానిక పెద్ద బస్టాండ్ సెంటర్‌లో గల ఎన్టీఆర్ విగ్రహానికి బుధవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జునరావు, మాజీ వైస్ సర్పంచ్ షేక్ జిలాని, మాజీ ఎంపీటీసీ సభ్యులు గాలిముట్టి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

**తెలుగుయువత అధ్యక్షుడు ఆధ్వర్యంలో....**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థపాక అధ్యక్షులు, స్వర్గీయ పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారకరామారావు 102వ జయంతి వేడుకలు కాటూరివారిపాలెంలో మండల తెలుగుయువత అధ్యక్షుడు పోపూరి నరేష్ బాబు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 18వ వార్డు ప్రెసిడెంట్ కాటూరి నారాయణరావు, చిన్న చెరువు ప్రెసిడెంట్ చాగంటి కోటేశ్వరరావు, 19వ వార్డ్ అధ్యక్షులు మామిళ్లపల్లి వెంకటేశ్వర్లు (ఎంపి), ఐటీడీపి రావిపాటి ఆంజనేయులు, కాటూరి వెంకట్రావు, రావిపాటి అశోక్, కార్యదర్శి నాగరాజు, చెన్నారెడ్డి వెంకటేష్, కొల్లా నరేంద్ర, 18వ వార్డు ఉపాధ్యక్షులు రాజశేఖర్, బిరుదుల మోషే, తదితరులు పాల్గొన్నారు.

**పట్టణ పార్టీ కార్యాలయంలో....**

తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన 102వ జయంతి వేడుకలను పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, ముల్లా ఖుద్దూస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు అందజేశారు. అనంతరం స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల, పట్టణ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, ముల్లా ఖుద్దూస్, మాజీ సర్పంచ్ కాటూరి నారాయణ ప్రతాప్, ఎండి గౌస్, ముల్లా రబ్బానీ, ముల్లా గౌస్ బాషా, మౌలాలి, మూగచింతల తెలుగు యువత నాయకులు గుమ్మళ్ళ సుబ్బారావు, వీరిశెట్టి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

**మహిళా నేత సోమిశెట్టి శ్రీదేవి ఆధ్వర్యంలో....**

ఎన్టీఆర్ 102 వ జయంతి సందర్భంగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు బుధవారం స్థానిక వేణుగోపాలస్వామి ఆలయం వద్ద డ్వాక్రా సంఘాల ఆధ్వర్యంలో మహిళా నాయకురాలు సోమిశెట్టి శ్రీదేవి ఘనంగా ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా డ్వాక్రా సంఘాల మహిళలతో కలిసి కేక్ కట్ చేసి అందరికి అందజేశారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా సంఘాల మహిళలు, తదితరులు పాల్గొని ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళులర్పించారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుక భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మే 28)

కందుకూరు పట్టణంలో తెలుగుజాతి కీర్తి పతాకం, తెలుగు ప్రజల ఆరాధ్య దైవం విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు 102 వ జయంతి వేడుకలు స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచనలతో బుధవారం వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి టిడిపి కార్యకర్తలు, నాయకులు, పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ముందుగా పార్టీ నాయకులు కార్యకర్తలు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయనను స్మరిస్తూ ఘనంగా నివాళులర్పించారు. టపాసులు, భాణాసంచా కాల్చుతూ భారీ కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ విగ్రహ కమిటీ కన్వీనర్, మాజీ పట్టణ టిడిపి అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అన్న నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచనతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచంలో తెలుగువారు ఎక్కడున్నా బ్రతికున్నంత కాలం అన్న ఎన్టీఆర్ చిరస్మరణీయుడేనని కొనియాడారు. పేదలకు కూడు గుడ్డ రూపాయికే బియ్యం, తెలుగువారి ఆత్మగౌరవం అన్నీ అన్న నందమూరి తారక రామారావు పుణ్యమేనని తెలిపారు. కార్యక్రమం అనంతరం భారీగా తరలివచ్చిన ప్రజలకు, కార్యకర్తలకు అల్పాహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చిలకపాటి మధుబాబు, గోచిపాతుల మోషే, నాదెళ్ల వెంకట రమణయ్య, వడ్డెళ్ళ రవిచంద్ర, మహర్షి శ్రీను, గొంది నరసింహారావు, రూబీ, జియా, పొన్నగంటి వెంకట్రావు, మొదడుగు వెంకటేశ్వర్లు, కొత్తూరి వెంకట సుధాకర్, చక్క కేశవరావు, చీదెళ్ళ వేణు పోకూరి రాంబాబు, మేడ మల్లికార్జున, వెంకట కృష్ణ, మోసంగి ప్రసాద్, మంగపాటి శ్రీను, కిషోర్, మధిర మధు, కల్లూరి వెంకటేశ్వర్లు, బెల్లం వెంకటేశ్వర్లు, ముప్పవరపు వేణు, మచ్చ మనోహర్, పొన్నగంటి వెంకటరావు, ఓరుగంటి రామ్మూర్తి, షేక్ మూస, పాలేటి కోటేశ్వరరావు, వలేటి వెంకటేశ్వర్లు ద్రాక్షాయిని పట్టణ, వార్డు అధ్యక్షులు, నాయకులు, నందమూరి అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 28)

స్వర్గీయ నందమూరి తారక రామారావు జన్మదినం సందర్భంగా, ముప్పవరపు వీరయ్య చౌదరిని స్మరించుకుంటూ ఉప్పుగుండూరులో శ్రీ కమ్మవారి కల్యాణ మండపం వారి ఆధ్వర్యంలో ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ఒంగోలు, లయన్స్ క్లబ్ సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం నందు సుమారు 200 మందికి షుగరు, బి పి, మరియు ఈసిజి గుండె సంబంధ వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులు అందచేశారు. ఉచిత మెగా వైద్య శిబిరం నందు ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ శ్రీధర్ చివుకుల, ఎండోక్రైనాలజీ డాక్టర్ జయవర్ధన్ ఉల్చి, ఎముకలు మరియు కీళ్ల వైద్య నిపుణులు డాక్టర్ ఉమాపతి చౌదరి, డాక్టర్ ప్రకాష్ చవల, రెస్పిరేటరీ మెడిసిన్ మరియు ఛాతీ వైద్య నిపుణులు డాక్టర్ అనిల్ కుమార్, సాధారణ వ్యాధులు మరియు డయాబెటాలాజిస్ట్ డాక్టర్ గోనుగుంట్ల శ్రీనివాస్, స్త్రీ వైద్య సంతాన సాఫల్య నిపుణురాలు డాక్టర్ ఎస్ రాధ పాల్గొన్నారు. మెగా వైద్య శిబిరంలో ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి 15 రోజుల ఉచిత డాక్టర్ కన్సల్టేషన్ మరియు వైద్య పరీక్షలలో 50 % రాయితీ అందిస్తున్నట్టు ఉపాస్ హాస్పిటల్ డైరెక్టర్స్ డాక్టర్ ఉమాపతి చౌదరి, డాక్టర్ ప్రకాష్ చవల, డాక్టర్ అనిల్ కుమార్ మరియు డాక్టర్ అనపర్తి శ్రీనివాస్ తెలియ చేశారు. గుండె సంబంధ వైద్య పరీక్షలు చేయించుకోవడం వలన ముందస్తు ఆరోగ్య సమస్యలు గుర్తించి సరియైన వైద్య చేయించుకోవడానికి ఉపయోగకరం అవుతుంది అని ప్రముఖ గుండె వైద్య నిపుణులు, ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ శ్రీధర్ చివుకుల తెలియజేశారు. ఉచిత మెగా వైద్య శిబిరం నందు కాట్రగడ్డ చంద్ర బాబు, మార్కెటింగ్ మేనేజర్ బాషా, పిఆర్ఓ రాము, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.






## మానవతకు మరో మనోహరం దాతల సహకారంతో ఆంబులెన్స్ ఏర్పాటు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, మే 28)

పొదిలి మానవతా శాఖ అనేక సేవా కార్యక్రమాలతో అలాగే రాష్ట్ర స్థాయిలో మానవత కీర్తి ప్రతిష్టలను మరింత పెంచుతూ అన్ని రంగాలలో ముందుకు పోతుంది అనడంలో అతిశయోక్తి లేదు. అందులో భాగంగా బుధవారం మరొక అడుగు ముందుకు వేస్తూ పేదలకు మరింత చేరువ కావాలనే దృడ సంకల్పంతో మనసున్న దాతలు పేర్ల శ్రీనివాసరావు, రవ్వ సుబ్బారావులు సంయుక్తంగా అందించిన భారీ విరాళంతో బుధవారం ఉచిత అంబులెన్స్‌ను కొనుగోలు చేసి పొదిలి కార్యాలయం దగ్గరకు చేర్చినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఇతర పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసుకొని వచ్చే నెలలో పేదలకు, పొదిలి ప్రజలకు అంకితం చేస్తూ ఉచిత సేవలు అందించడానికి సిద్ధంగా ఉంటుందని సగర్వంగా తెలియచేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఇంత పెద్ద ఆలోచనకు కార్యరూపమిచ్చి ఆచరణలోకి తెచ్చిన పేర్ల శ్రీనివాసరావు, రవ్వ సుబ్బారావులకు మానవత పొదిలి శాఖ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తుందని తెలిపారు.




## ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన ఏపీడీ



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మే 28)

మండలంలోని బుధవారం ఏపీడి భాస్కరరావు ఉపాధి హామీ కార్యాలయాన్ని సందర్శించి వివిధ ఫైల్స్‌ను తనిఖీ చేశారు. మండలంలోని ఎన్‌ఆర్‌ఈజీఎస్ పనులకు సంబంధించి ఫార్మా పాండ్స్, ఉపాధి కూలీల ప్రణాళిక గురించి, యోగేంద్ర, ప్లాంటేషన్ మరియు టాస్క్ అటెండెన్స్ గురించి తెలుసుకొని తగ సూచన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సుధాకర్ , ఉపాధి సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మే 28)

దివంగత మాజీ ముఖ్యమంత్రి టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు 102 జయంతి వేడుకలు తాసిల్దార్ కార్యాలయంలో బుధవారం తాసిల్దార్ వి పుల్లారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలుగుజాతికీ, తెలుగుభాషకూ దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన వ్యక్తి, తెలుగుగంగ ప్రాజెక్టులో పట్టుబట్టి రాయలసీమ సాగునీటి అంశాన్ని చేర్చిన ఘనత కూడా ఎన్టీఆర్‌దే అని, దేశంలోనే మొట్టమొదటిసారిగా రెండు రూపాయల కిలో బియ్యం ప్రవేశపెట్టి పేదల మనసు దోచుకున్న ఏకైక వ్యక్తి నందమూరి తారక రామారావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

## కరేడులో ఉపాధి హామీ పథకం పనుల పరిశీలన



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మే 28)

ఉలవపాడు మండలం కరేడు గ్రామపంచాయతీ నందు జరుగుచున్న ఉపాధి హామీ పథకం పనులను బుధవారం రోజున కందుకూరు ఏపీడి బాబురావు పనులను పరిశీలించి ఉపాధి శ్రామికులకు తగు సూచనలు కొలతలు యందు సలహాలు ఇవ్వడం జరిగింది. జీవనజ్యోతి బీమా యోజన ద్వారా ప్రభుత్వం కలిగిస్తున్న 2 లక్షల రూపాయల బీమా సౌకర్యం గురించి వివరించడం జరిగినది. పనుల గురించి అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏపీవో అబ్దుల్లా, టిఏ మల్లికార్జునరావు పాల్గొనడం జరిగింది.

## కాలువలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 28)

నాగులుప్పలపాడు మండలం బసవన్నపాలెం గ్రామానికి పోయేదారిలో తూర్పు వైపుకు పారే గుండ్లకమ్మ నది కుడి కాలువతో బుధవారం ఓ గుర్తు తెలియని మృతదేహం లభ్యమయ్యింది. మృతుని వయస్సు సుమారు 65 నుంచి 70 సంవత్సరముల ఉంటుందని పోలీసులు గుర్తించారు. సుమారు 48 గంటలు ముందు నీటిలో పడి చనిపోయినట్లుగా తెలుస్తోంది. సంఘటనపై బసవన్నపాలెం వీఆర్వో రిపోర్ట్ మేరకు మద్దిపాడు ఎస్ఐ శివ రామయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఎవరికైనా సదరు వ్యక్తి తెలిసినట్లైతే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కోరారు.